APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్

# వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 | సంచిక : 46 | జూలై 08 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల : 2 రూ.

## కేరళంలో భారీ వర్షాలు.. వయనాడ్‌లో విరుచుకుపడిన కొండచరియలు..

కేరళంలో కురుస్తున్న భారీ వర్షాలు మరోసారి వయనాడ్ జిల్లాలో ప్రమాదానికి దారితీశాయి. మంగళవారం మీప్పాడి సమీపంలోని కల్లాడి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న సొరంగ మార్గం వద్ద భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సహాయక బృందాలు వెంటనే రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి వయనాడ్ ప్రాంతంలో సోమవారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భారీగా మట్టి, బండరాళ్లు ఒక్కసారిగా కొండపై నుంచి కూలిపడి నిర్మాణ ప్రాంతాన్ని పూర్తిగా కప్పివేశాయి. ప్రమాదం సంభవించగానే అక్కడ ఉన్న కార్మికులు ప్రాణభయంతో పరుగులు తీశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఘటనలో కనీసం ఐదుగురు గాయపడగా, మరికొందరు మట్టిలో చిక్కుకుని ఉండొొచ్చని అధికారులు భావిస్తున్నారు.

## సిరియాలో భారీ పేలుడు.. ఫ్రాన్స్ అధ్యక్షుడికి తప్పిన ముప్పు

డెమాస్కస్, జులై 7: సిరియా రాజధాని డమాస్కస్ నగరంలో ఇవాళ (మంగళవారం) భారీ పేలుడు సంభవించింది. సిరియాలో తలెత్తిన చరిత్రాత్మక రాజకీయ మార్పుల తర్వాత, మాజీ అధ్యక్షుడు బషర్ అల్-అసద్ పతనం అనంతరం అక్కడి పర్యటనకు వచ్చిన మొట్టమొదటి ప్రముఖ యూరోపియన్ యూనియన్ (జుఖ) దేశాధినేతగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ రికార్డు సృష్టించారు. అయితే, ఆయన పర్యటన సాగుతున్న తరుణంలోనే ఈ పేలుడు సంభవించడం తీవ్ర కలకలం రేపింది.

# ఇండోనేషియా పర్యటనలో మోడీకి లభించిన గౌరవం



మన దేశ ప్రధానికి ఒక విదేశీ గడ్డ మీద అత్యంత అరుదైన స్వాగతం లభిస్తే.. అది మనకు మొదటి పేజీ వార్త కాదా? సదరు దేశ చరిత్రలో అరుదైన స్వాగతం పొందిన రెండో విదేశీ అధినేత/ప్రధాని అయినప్పుడు.. ఆ పరిణామం మన దేశ మీడియాలో అంతంతమాత్రంగా కవర్ కావటం దేనికి నిదర్శనం? అందులోకి సదరు దేశం ప్రపంచంలోనే అత్యధిక ముస్లిం జనాభా దేశంగా ఉండి.. ఆ దేశంలో సంబంధాలు అంతంతగా అన్నట్లు విశ్లేషణలు వినిపించే వేళ.. అందుకు భిన్నంగా లభించిన అత్యంత అరుదైన స్వాగతానికి తెలుగు మీడియా ఇచ్చిన ప్రాధాన్యత చూస్తే.. అసలు వీరికి ఏమైంది?అన్న సందేహం కలుగకమానదు. ఇండోనేషియా అనంతరం ఆస్ట్రేలియా.. న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్రమోడీకి అనూహ్య రీతిలో అత్యంత అరుదైన స్వాగతం లభించింది. ఒక విధంగా చెప్పాలంటే డబుల్ ధమాకాగా చెప్పాలి. ఇండోనేషియాకు వెళ్లిన విదేశీ దేశాధినేతలకు.. ప్రధానులకు తమ యుద్ధ విమానాలతో రక్షణగా నిలుస్తూ స్వాగతం పలకటం అరుదైన స్వాగతంగా పరిగణిస్తారు. ఇండోనేషియా గగనతలంలోకి నరేంద్ మోడీ ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా వన్ విమానం ప్రవేశించినంతనే ఆ దేశ వైమానిక దళానికి చెందిన ఎఫ్16, సుఖోయ్ 30 ఫైటర్జెట్లు ఆయన విమానానికి ఇరువైపులా చేరి సురక్షితంగా జకార్తాలో ల్యాండ్ అయ్యే వరకు ఎస్కార్ట్ గా నిలవటం విశేషం. ఇలాంటి అరుదైన స్వాగతం కొన్ని దేశాధినేతలకు మాత్రమే ఇప్పటివరకు దక్కింది. అంతేనా.. విషయం అక్కడితో ఆగితే ఇంతగా ప్రస్తావించాల్సిన అవసరం లేదు. జకార్తా విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ప్రోటోకాల్ ను పక్కన పెట్టి.. ఆయనే స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి భారత ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలకటం అత్యంత అరుదైన అంశంగా చెబుతున్నారు. అత్యంత అరుదైన అన్న పదాన్ని వాడటానికి కారణం.. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న డేటా ప్రకారం చూస్తే.. ఇండోనేషియా చరిత్రలో ఒక విదేశీ అధినేతకు యుద్ధ విమానాలు ఎస్కార్టుగా వ్యవహరించి స్వాగతం పలికి.. విమానాశ్రయంలో ఆ దేశ అధ్యక్షుడే స్వయంగా వచ్చి వెల్ కం చెప్పిన రెండో సందర్భంగా ఇదే కావటం దీనికి కారణంగా చెప్పాలి. ప్రజాస్వామ్య దేశ ప్రధానికి ఈ తరహా గౌరవం లభించటం ఇదే తొలిసారిగా చెప్పొచ్చు. ఇంతటి అరుదైన ఆత్మీయ ఘన స్వాగతం చివరకు అమెరికా.. చైనా దేశాధినేతలకు కూడా ఈ తరహా గౌరవం లభించకపోవటం గమనార్హం. గతంలో చైనా అధ్యక్షుడు షి జిన్ పింగ్ 2022లో ఇండోనేషియా వెళ్లారు. అప్పుడు బాలిలో జీ20 సదస్సు జరుగుతోంది. పలు దేశాధినేతలు ఈ సదస్సులో హాజరయ్యేందుకు వెళ్లగా.. చైనా అధ్యక్షుడికి మాత్రమే ఆయన ప్రయాణిస్తున్న విమానానికి ఫైటర్ జెట్ ఎస్కార్ట్ గౌరవాన్ని అందించింది. అప్పుడు కూడా ఇండోనేషియా అధ్యక్షుడు ఎయిర్ పోర్టుకు వెళ్లి స్వాగతం పలికింది లేదు. ఆ సదస్సుకు పలు దేశాల అధినేతలు.. ప్రధానులు హాజరవుతున్న వేళలో.. చైనా అధ్యక్షుడుకు కాస్త భిన్నమైన స్వాగతం పలకటం ద్వారా.. చైనా తమకు ఎంత ముఖ్యమన్న విషయాన్ని ఇండోనేషియా చెప్పకనే చెప్పేసింది. ఇక్కడే మరో అంశాన్ని ప్రస్తావించాలి. ఇండోనేషియాతో సన్నిహిత సంబంధాలు ఉన్న సింగపూర్, మలేషియా అధినేతలు ఆ దేశంలో పర్యటించిన సందర్భంలో నాటి అధ్యక్షులు వెళ్లి స్వాగతం పలికిన ఉదంతాలు ఉన్నాయి. కానీ.. ఫైటర్ జెట్లతో స్వాగతం పలికింది లేదు. కట్ చేస్తే.. సరిగ్గా నాలుగేళ్లకు భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఫైటర్ జట్లతో మాత్రమే కాదు.. ఇండోనేషియా దేశాధ్యక్షుడు స్వయంగా వచ్చి.. స్వాగతం పలకటం, ఆత్మీయ ఆలింగనం చేసుకోవటం ఇప్పుడు అందరిని ఆకర్షిస్తోంది. ఇప్పటివరకు ఈ తరహా గౌరవాన్ని పొందిన వారిలో మోడీ రెండోవారు. అంతకుముందు 2017లో సౌదీ రాజు సల్మాన్ బిన్ అబ్దుల్ అజీజ్ ఇండోనేషియాలో పర్యటించిన వేళ.. అప్పటి ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి స్వాగతం పలకటమే కాదు.. ఫైటర్ జెట్ల ఎస్కార్టుతో స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆ తరహాలో స్వాగతాన్ని సొంతం చేసుకున్నది నరేంద్ర మోడీ మాత్రమే. ఇక్కడో ఆసక్తికర అంశాన్ని ప్రస్తావించాలి. 2018లో ప్రధాని నరేంద్ర మోడీ జకార్తాకు వచ్చినప్పుడు ఇండోనేషియా అధ్యక్ష భవనం వద్ద స్వాగతం లభించింది. అప్పటి ఆ దేశ అధ్యక్షుడు జోకో విడోడో అధికారిక స్వాగతం ఇచ్చారే తప్పించి.. ఎయిర్ పోర్టుకు రావటం.. ఫైటర్ జెట్లతో స్వాగతం పలకటం లాంటివి జరగలేదు. మరి.. ఇప్పుడే ఇలా ఎందుకు జరిగిందన్న విషయంలోకి వెళితే.. పలు ఆసక్తికర అంశాలు కనిపిస్తాయి. అందులో మొదటిది గత ఏడాది గణతంత్ర దినోత్సవం (జనవరి 26, 2025) సందర్భంగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను విశిష్ఠ అతిథిగా ఆహ్వానించారు. ఆ సందర్భంగా ఆయనకు ఇచ్చిన అత్యున్నత ఆతిథ్యానికి.. ప్రధాని నరేంద్ర మోడీతో ఏర్పడిన వ్యక్తిగత స్నేహానికి గుర్తుగా తాజాగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రోటోకాల్ ను బ్రేక్ చేసి.. అరుదైన గౌరవాన్ని రిటర్న్ గిఫ్టుగా ఇచ్చారని చెప్పొచ్చు. 2018లో ఇండోనేషియాను ప్రధాని మోడీ పర్యటించిన సందర్భంలో ఇరు దేశాల బంధాన్ని సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చారు. గడిచిన ఎనిమిదేళ్లలో రెండు దేశాల మధ్య రక్షణ.. నౌకాదళ సహకారం పెద్ద ఎత్తున పెరిగాయి. ఇరుదేశాల మధ్య రక్షణ బంధం ఎంత బలంగా ఉందన్నది తాజాగా ప్రపంచానికి చెప్పేశారని చెప్పాలి.అంతేకాదు.. ఇండో - పసిఫిక్ రీజియన్ లో చైనా దూకుడును అడ్డుకోవటానికి భారత్-ఇండోనేషియాలు కీలక భాగస్వాములుగా మారాయన్న విషయాన్ని తాజా చర్యతో చెప్పేశాయని చెప్పాలి. చివరగా మరో ఆసక్తికర అంశాన్ని ప్రస్తావించి.. ముగిస్తాం.మోడీ ఇండోనేషియా పర్యటన సందర్భంగా అక్కడి టీవీ చానళ్లు.. సోషల్ మీడియా.. మీడియా భారీ ప్రాధాన్యతను ఇచ్చింది. అంతేకాదు.. తమ దేశాధ్యక్షుడు స్వయంగా ఎయిర్ పోర్టుకు వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీకి స్వాగతం పలకటం.. ఫైటర్ జెట్లతో స్వాగతం పలకటం లాంటి అంశాల్ని ప్రస్తావించటం ద్వారా.. భారీ ప్రాధాన్యతను ఇచ్చాయి.సోషల్ మీడియాలోనూ నరేంద్రమోడీ పర్యటనను ఆ దేశ నెటిజన్లు సానుకూలంగా స్పందించటం కనిపిస్తుంది. మోడీ తాజా పర్యటన ద్వారా చోటు చేసుకున్నపరిణామాల్ని చూస్తే.. ప్రపంచంలోనే అధిక ముస్లిం జనాభా ఉన్న దేశం ప్రధాని మోడీని తక్కువ చేసి చూడటం.. అనుమానంగా చూడటం లాంటివి చేయటం లేదన్న విషయాన్ని స్పష్టం చేశాయని చెప్పాలి.

# టీఆర్ఎస్ పార్టీ పేరుపై కవితకు ఢిల్లీ హైకోర్టులో ఊరట..



న్యూఢిల్లీ: టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) పార్టీ పేరు కేటాయింపు వివాదంలో కల్వకుంట్ల కవితకు ఢిల్లీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదంటూ కేంద్ర ఎన్నికల సంఘం (ECI) ఈ ఏడాది మే 12, జూన్ 23 తేదీల్లో నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై వారం రోజుల్లో సమాధానం ఇవ్వడానికి కవితకు అవకాశం కల్పిస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఎన్నికల సంఘం నోటీసులకు ఇప్పటివరకు స్పందించని కవిత.. నేరుగా మంగళవారం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం వారం రోజుల్లో కవిత తన అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి హైకోర్టు సూచించింది. విచారణ సందర్భంగా ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికే టీఆర్ఎస్ పేరుతో పోలిక ఉన్న రెండు రాజకీయ పార్టీలు నమోదై ఉన్నందున అదే పేరును కవితకు కేటాయించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. అంతేకాకుండా టీఆర్ఎస్ పేరుపై వెయ్యికి పైగా అభ్యంతరాలు వచ్చాయని, గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ఎవరికీ వ్యక్తిగతంగా వాదనలు వినడానికి అవకాశం ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. టీఆర్ఎస్ పేరును కేటాయించడం సాధ్యం కాదని ఇప్పటికే కవితకు స్పష్టం చేసినట్లు ఈసీ తరఫు న్యాయవాది తెలిపారు. మరోవైపు కవిత తరఫు న్యాయవాది మాత్రం టీఆర్ఎస్ పేరును ఆమెకు కేటాయించాలని కోర్టులో వాదనలు వినిపించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన నోటీసుల నేపథ్యంలో కవితకు వాదనలు వినిపించే అవకాశం ఇవ్వకుండానే ప్రతికూల నిర్ణయం తీసుకోవడం సముచితం కాదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఢిల్లీ హైకోర్టు వారం రోజుల్లో కవిత అభిప్రాయాలను తెలిపిన తర్వాత వ్యక్తిగతంగానూ ఆమె వాదనలు విని తుది నిర్ణయం తీసుకోవాలని ఈసీకి ఢిల్లీ హైకోర్టు సూచించింది.

# తమిళనాడు సీఎం విజయ్ గొప్ప నిర్ణయం




తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీసుకున్న నిర్ణయంపై ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి ప్రశంసలు కురిపించారు. ఇటీవల రాష్ట్రంలోని ఆలయాలకు సంబంధించి ఆదాయం విషయంలో విజయ్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని.. తెలుగు రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని కోరారు. విజయ్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని.. ఆలయాలకు వచ్చే ఆదాయం ఆలయాల కోసమే ఖర్చు చేయాలన్నారు. ఇతర అవసరాల కోసం ఖర్చు చేయడం సరికాదన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆలయాలకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలను ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి స్వాగతించారు. తమిళనాడులోని హిందూ ఆలయాల నుంచి వచ్చే ఆదాయాన్ని.. కేవలం ఆలయాల అభివృద్ధి కోసం కేటాయించేలా నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. విజయ్ చాలా మంచి నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు. హిందూ ఆలయాలకు వచ్చే ఆదాయాన్ని ఇతర అవసరాల కోసం మళ్లించూకడదని.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు కూడా తమిళనాడు సీఎం విజయ్ తీసుకున్న నిర్ణయాన్ని.. తెలుగు రాష్ట్రాలలో అమలు చేసేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్ దేవాదాయశాఖకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయాలకు సంబంధించి ఆస్తులు, భూములు, ఆదాయాలపై ఆడిట్ చేయడంతో పాటుగా డిజిటలైజ్ చేయాలని నిర్ణయించారు. ఆలయాలకు వచ్చే ఆదాయాన్ని సంక్షేమ పథకాలకు మళ్లించకుండా ఆలయాల అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలు, అర్చకుల సంక్షేమానికి మాత్రమే వినియోగించాలని నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఆలయాలకు వచ్చిన నిధులతో నిర్మించాలనుకున్న కమర్షియల్ కాంప్లెక్స్‌లు, కళ్యాణ మండపాలు వంటి ప్రాజెక్టుల్ని కూడా రద్దు చేశారు. ఈ విషయాన్ని శ్రీనివాసానంద సర్వతి ప్రస్తావించారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. తెలుగు రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో కొందరు మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని శ్రీనివాసానంద ఆరోపించారు. హిందువులపై లాయర్ జడ శ్రవణ్ కుమార్, ప్రశ్న రావణ్, ప్రకాష్ రాజ్‌లు విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ హిందవులకు వ్యతిరేకంగా ఉన్నవారికి న్యాయసాయం చేస్తుందని.. ఈ కుట్ర వెనుక ఆ పార్టీ కూడా ఉందన్నారు. ప్రకాష్ రాజ్ హిందూ పేరు పెట్టుకుని సనాతన ధర్మాన్ని కించపరిచేలా మాట్లాడటం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హిందూ దేవుళ్లను కించపరిచే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీలో జరిగిన తప్పుల్ని చెబితే తమను టార్గెట్ చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను కొందరు ఉద్దేశపూర్వకంగానే టార్గెట్ చేశారని ఆరోపించారు హిందూ సంఘాల నేత తురగా శ్రీరామ్. రాష్ట్రంలో రిజర్వేషన్లను లాక్కునే ప్రయత్నం జరుగుతోందని.. వీరి వెనుక కొంతమంది రాజకీయ నేతలు ఉన్నారని వ్యాఖ్యానించారు. కొంతమంది హిందుత్వాన్ని టార్గెట్ చేసి.. యూట్యూబర్, జర్నలిస్టుల ముసుగులో దాడులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్న రావణ్‌కు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మద్దతు ఇవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలన్నారు.

# 'పవన్ కళ్యాణ్ పర్ఫెక్ట్ పొలిటీషియన్.. జూనియర్ ఎన్టీఆర్ కాబోయే సీఎం': వేణుస్వామి



జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్ఫెక్ట్ రాజకీయ నాయకుడని వేణు స్వామి వ్యాఖ్యానించారు. జూనియర్ ఎన్టీఆర్ కాబోయే సీఎం అని ఆయన జోస్యం చెప్పారు. ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో పవన్ కళ్యాణ్ ముక్కుసూటి వైఖరికి రాజకీయాలు సరిపడవని చెప్పిన వేణు స్వామి.. ఇప్పుడు అదే పవన్‌ను పర్ఫెక్ట్ పొలిటీషియన్ అని అభివర్ణించడం ఆసక్తికరంగా మారింది.

పవన్ కళ్యాణ్ పర్ఫెక్ట్ పొలిటీషియన్.. జూనియర్ ఎన్టీఆర్ కాబోయే ముఖ్యమంత్రి అంటూ ప్రముఖ జ్యోతిష్కుడు వేణుస్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముక్కుసూటి వైఖరి కారణంగా రాజకీయాల్లో ఆయన ఆశించిన స్థాయిలో విజయం సాధించలేరని వేణు స్వామి గతంలో తెలిపారు. జగన్‌ను ఓడించి పవన్ కళ్యాణ్ సీఎం కావాలని తాను కోరుకుంటున్నానంటూ 2024 ఎన్నికల ఫలితాలకు రెండు నెలల ముందు వేణు స్వామి మాట్లాడిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. 2019లో పవన్ కళ్యాణ్ సీఎం కాలేదని అంతకు రెండేళ్ల ముందే తాను చెప్పానని కూడా వేణు స్వామి గతంలో చెప్పారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ సీఎం అవుతారని కూడా వేణు స్వామి గతంలోనే చెప్పారు. తారక్ మఖ నక్షత్రంలో జన్మించారు, జయలలిత కూడా ఇదే నక్షత్రంలో జన్మించారు. ఈ నక్షత్రంలో జన్మించిన వారు రాజకీయాల్లో బాగా రాణిస్తారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే తిరుగుండదు అని వేణు స్వామి గతంలో చెప్పారు. అయితే 2024 నాటికి పవన్ కళ్యాణ్ పార్టీనే ఉండదని ఆ సమయంలో వేణుస్వామి చెప్పారు. కానీ దానికి విరుద్ధంగా జరిగింది. ఇక తాజా ఇంటర్వ్యూలో మోదీ కారణజన్ముడు అన్న వేణు స్వామి.. విజయ్ దేవరకొండ కష్టపడతాడని.. ప్రభాస్ కారణజన్ముడు, రేవంత్ రెడ్డి తెలంగాణ తోపు, కేసీఆర్ తెలంగాణ జాతిపిత అన్నారు. చిరంజీవిని కష్టంతో పైకి వచ్చిన కారణ జన్ముడన్న ఆయన.. రామ్ చరణ్ వంశాన్ని నమ్ముకోకుండా కష్టపడుతున్నాడని అన్నారు. ఎన్టీఆర్ యుగ పురుషుడని.. జూనియర్ ఎన్టీఆర్ కాబోయే ముఖ్యమంత్రి అని.. పవన్ కళ్యాణ్ (తరువాయి 3వ పేజీలో)

# రాముడి కానుకలన్నీ సేఫ్



లఖ్‌నవూ : అయోధ్య రామమందిరానికి భక్తులు సమర్పించిన కానుకలన్నీ భద్రంగా ఉన్నాయని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ స్పష్టం చేసింది. మార్చి 31, 2026 నాటికి ట్రస్ట్ ఆధీనంలో 32.259 కేజీల బంగారం.. 1,518.925 కేజీల వెండి వస్తువులు ఉన్నట్లు అధికారికంగా ప్రకటించింది. విరాళాల చోరీ వివాదం నేపథ్యంలో రామాలయ ట్రస్ట్ కానుకల లెక్కలు తేల్చింది. మాయమయ్యాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగిన బంగారు రామచరితమానస్, వజ్రాల నెక్లెస్, వెండి పాదుకలను ట్రస్ట్ సభ్యులు మీడియా సమక్షంలో ప్రదర్శించారు. ప్రతి కానుకకూ దాత వివరాలతో సహా రికార్డులు ఉన్నాయని ట్రెజరర్ స్వామి గోవింద్ దేవ్ గిరి తెలిపారు. ఏటా స్వతంత్ర సీఏ సంస్థతో భౌతిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులు ఇచ్చిన 849 కేజీల వెండి వస్తువులను భారత ప్రభుత్వ మింట్ ద్వారా కరిగించి, శుద్ధి చేసి భద్రపరిచామని గోవింద్ పేర్కొన్నారు. కాగా, విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్, సభ్యుడు అనిల్ మిశ్రాలు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తాత్కాలిక జనరల్ సెక్రటరీగా కృష్ణ మోహన్‌ను నియమించింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేక సీఈఓ నియామకానికి నిర్ణయం తీసుకుంది. సిట్ దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తామని, తప్పు చేసిన వారిని వదిలేది లేదని ట్రస్ట్ స్పష్టం చేసింది.

# అమ్మకి,తల్లికి బోలెడంత తేడా!

ఈ మధ్య హైదరాబాదుకు చెందిన ఓ పెద్దాయన 'గారు' శబ్దం పై పెద్ద చర్చ పెట్టారు. నన్నయ, తిక్కనలను నన్నయ గారు, తిక్కన గారు అంటే బావుంటుందన్నది ఆయన అభిప్రాయం.'గారు' పదం పై చర్చ కొత్తేంకాదు కాని, ఇపుడు ఈయన మళ్లీ ఎందుకు రచ్చచేస్తున్నాడని అనుమానం వచ్చింది.ఈయన జగన్ వీరాభిమాని. ఫలితాలు వచ్చి జగన్ చిత్తుగా ఓడిపోయాడని తెలిసినపుడు ఈయన పడ్డ బాధ అంతాఇంతా కాదు.ఈ విషయంలో ఫేస్ బుక్ లో చీవాట్లు బాగానే తిన్నాడనుకోండి. బహుశా తన అభిమానులు ఆ గొడవ మరిచిపోవడానికే ఈ కొత్త గొడవ సృష్టించాడేమో తెలియదు.అసలు నన్నయను, తిక్కనను గారు అనకపోతే నష్టమేమీ లేదు. అమ్మని అమ్మగారంటామా? దేవుడుని దేవుడు గారు అనము. అతి గొప్పవారికి కాని, అతి నీచులకు గాని 'గారు' తగిలించం. దొంగను దొంగగారనము. అలాగే ఇది కూడా.దీనికి ప్రకాశంపంతులు 'గారు గారికి' ఉదాహరణ ఎలాగూ ఉంది. అందుకే అమ్మను అమ్మగారని అనం. అంతేకాదు..చాలమంది అమ్మ,తల్లి పదాలు ఒకటే అనుకుంటారు.కాని చాల తేడా ఉంది. అమ్మ అమ్మే! తల్లి తల్లే! అమ్మ-తల్లీ ఒకటి కాదు.ఒక్క మాటలో చెప్పాలంటే తలచుకుంటే ఏ స్త్రీ అయినా తల్లి కావచ్చునేమో కాని, అమ్మ కాలేదు.ఆ మాట కొస్తే అమ్మ కావడానికి పెళ్లి కావాలన్న నిబంధన ఏదీ లేదు.మదర్ థెరిసా వంటి అమ్మలు ఎందరో మనకి కనిపిస్తారు. పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్ది సర్వస్వం త్యాగం చేసేది అమ్మ! కష్టాలలో కన్నీళ్లు తుడిచినా,సంతోషంలో ఆనందభాష్పాలు రాల్చినా అమ్మకే చెల్లింది.తాను తిన్నా తినకపోయినా బిడ్డల ఆకలి తీర్చేది అమ్మ! అందుకే అమ్మను మించిన దైవం లేదు అంటాము. మన బాగోగులు చూస్తూ తను శ్రమ పడుతూ మన కోసం అహర్నిశలు పాడుపడే అమ్మనే మనం అమ్మగారు అనము. అమ్మగారు అని పిలిచినా అది ఆప్యాయతగా ఉండదు. యజమాని, కూలివాని మధ్య ఉండాల్సిన ఒక రకమైన భయంతో కూడిన వినయ సంబోధనలా ఉంటుందే తప్ప తల్లీ, బిడ్డల వాత్సల్యం అందులో మనకు గోచరించదు.



- గొర్రెల సత్యవతి, సెల్: 9492387819

# "రంప "ఎమ్మెల్యే చొరవతో తీరిన నీటి కష్టాలు

**హర్షం వ్యక్తం చేసిన కృష్ణుని పాలెం ఆర్ ఆర్ కాలనీ వాసులు.....**



గోకవరం జూలై 7 (జి ఎస్ బి వార్త) : గోకవరం మండలం కృష్ణుని పాలెంఆర్ అండ్ ఆర్ కాలనీలో గత 20 రోజులుగా మోటార్లు చెడిపోయి సాధారణ నీటికి నిర్వాసితులు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి స్పందించి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దృష్టికి తీసుకు వెళ్లగా..... ఆమె వెంటనే స్పందించి మరమ్మతులు చేసి ఆర్ ఆర్ కాలనీ వాసులకు నీళ్ళివ్వాలని ఏజెన్సీ అధికారులును ఆదేశించారు. దీనితో దేవీపట్నం సెక్రటరీ జ్యోతి పంచాయతీ నిధులతో మోటార్లు బాగుచేయించి, ఆదివారం మోటార్లు బిగించి నీటిని అందించారు.

# విలేఖరి అకాల మృతికి సంతాపం తెలిపిన కంబాల



గోకవరం జులై 7 (జి ఎస్ బి వార్త) : విశ్వం వాయిస్ పత్రిక విలేకరి రత్న కిషోర్ అకాల మృతి చాలా బాధాకరం. వారి అకాల మరణానికి చింతిస్తూ, ఆయనఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతున్ని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని బిజెపి నాయకుడు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు అన్నారు

# కోటి తలంబ్రాల వరి సాగు ప్రారంభించిన కళ్యాణ అప్పారావు

గోకవరం. జులై 07 (జి ఎస్ బి వార్త) : గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రీరామచంద్రులు వారికి కోటి తలంబ్రాలు పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా. ఈ రోజు. వరి సాగు సంబంధించి. నారు మడులు తయారు చేసి. శ్రీరామ చంద్రుల వేష ధారణలో. విత్తనాలు. భూమిలో వేసారు.. కళ్యాణ అప్పారావు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం శ్రీరామచంద్రులు వారికి కోటి తలంబ్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులు ధాన్యం పంపిణీ చెయ్యడం జరుగుతుంది అని భక్తులు వాటిని భక్త శ్రద్ధలతో. తలంబ్రాలు. తయారు చేసి. నాకు ఇస్తారు అని వాటిని. శ్రీ రామ నవమికి. భద్రాచలం వెళ్లి తలంబ్రాల రూపంలో స్వామివారికి. కళ్యాణంలో ఉపయోగిస్తారు అని. అన్నారు.. ఈ కార్యక్రమంలో. గ్రామ పెద్దలు. భక్తులు పాల్గొన్నారు.





# రైతులు వర్షాధారంతో ఆధారపడి పండే పంటలను పండించుకోవాలి



గోకవరం జూలై 7 (జి ఎస్ బి వార్త) : జిల్లా మేజిస్ట్రేట్ మరియు నీటిపారుదల శాఖ అధికారులు ఆదేశాల ప్రకారం ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు కురిసే అవకాశం లేనందువల్ల రైతులు నష్టపోకుండా వరి పంటకు ప్రత్యామ్నాయంగా వర్షాధారం తో వరి పంట పండించి కోవాలనివ్యవసాయ శాఖ అధికారిని రాజేశ్వరి తెలిపారు.. రైతులంతా మినుము లేదా నువ్వులు చల్లు కోవాలి. మరియు ఎక్కడైనా బోరు వసతి ఉండి పంట పండించే రైతులు ఉంటే ఆయిల్ పామ్ పండించుకోవాలి. వరి పంట నుండి ఆయిల్ పామ్ కి రైతులు కి ఉద్యాన వన శాఖ వారు ఆయిల్ పామ్ మొక్కలు పూర్తిగా ఉచితంగా ఇస్తున్నారు. మొక్కలు పొలం లో గుంతలు తవ్వి నాటడానికి వి బి జి రామ్ జీ ( ఎఅతీవస్త్రం) ద్వారా చేయిస్తారు అదే విధంగా మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటలు వంటి మినుము పెసర కోకో వంటి వాటి సాగు ఖర్చు కూడా ఉద్యాన శాఖ భరిస్తుంది. డ్రిప్ స్ప్రిన్లర్ కూడా రాయితో లో ఇస్తున్నారు. కాబట్టి రైతులందరూ వరి పంటకు ప్రత్యామ్నాయంగా పామ్ ఆయిల్ సాగు చేసుకోవాలని మొదటి నాలుగు సంవత్సరాలు ఎరువుల రాయితీ ఇస్తారు. ఐదవ సంవత్సరం నుండి గెలలు కంపెనీ ద్వారా కొని నేరుగా రైతుల అకౌంట్ లో వేస్తారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం ఉండదు. రైతుకి వరి పంట కన్నా ఎక్కువ ఆదాయం వస్తుంది. కాబట్టి రైతులందరూ గమనించి రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఉద్యాన శాఖ వారిని సంప్రదించి మీ వివరాలు నమోదు చేసుకోవాలి అని వ్యవసాయ అధికారి మల్లవరం కొత్తపల్లి గ్రామాల రైతులకు వివరించారు. అదే విధంగా రైతు యాప్ ద్వారా యూరియా పంపిణీ గూర్చి తెలిపారు. మల్లవరం లోని కొంత మంది కౌలు రైతులు మాకు కౌలు కార్డు లు వెంటనే జారీ చేయాలి అని కోరారు. ప్రతి గ్రామం లో ఉండే గ్రామ రెవెన్యూ అధికారి జారీ చేస్తారు. దాని ప్రకారమే రైతు యాప్ లో యూరియా పంపిణీ చేస్తాము అని తహశీల్దార్ వారి కి తెలియచేస్తారు అని చెప్పడం జరిగింది.

# స్వచ్ఛ కాకినాడ లక్ష్యానికి ప్రజల సహకారం అవసరం

**నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**



కాకినాడ సిటీ జూలై 7 జి ఎస్ బి వార్త : స్వచ్ఛమైన, పరిశుభ్రమైన కాకినాడ నగర నిర్మాణానికి నగరపాలక సంస్థ చేపడుతున్న చర్యలకు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని 35వ డివిజన్ పరిధిలోని సాలిపేట, మెయిన్ రోడ్ ప్రాంతాల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. మెయిన్ రోడ్డులోని పెట్రోల్ బంక్ సమీపంలో డ్రైనేజీ పరిస్థితిని స్వయంగా తనిఖీ చేసిన కమిషనర్, అక్కడి మ్యాన్‌హోల్‌ను తెరిపించి డ్రైన్‌లో పేరుకుపోయిన సిల్ట్‌ను వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. అధికారుల సమక్షంలోనే పారిశుద్ధ్య కార్మికులతో సిల్ట్ తొలగింపు పనులు చేపట్టించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో డ్రైనేజీల్లో చెత్త, సిల్ట్ పేరుకుపోవడం వల్ల నీటి నిల్వలు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాంటి పరిస్థితులు ఏర్పడకుండా నగరపాలక సంస్థ ముందస్తు చర్యలు చేపడుతోందని చెప్పారు. ప్రజలు కూడా ఇంటి చెత్తను డ్రైనేజీల్లో వెయ్యరాదని సూచించారు. స్వచ్ఛ కాకినాడ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు నగరపాలక సంస్థ కు సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సంబంధిత సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

**కాకినాడ సహాయ సంచాలకులు ఏవై శ్రీనివాస్**



కాకినాడ సిటీ జూలై 7 (జి ఎస్ బి వార్త ): కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని దివ్యాంగుల సాధికారత శాఖ ప్రతిష్ఠాత్మకంగా అందించే "దివ్యాంగుల సాధికారత జాతీయ పురస్కారాలు -- 2026" కొరకు అర్హులైన వ్యక్తులు, సంస్థల నుండి ఆన్‌లైన్ ద్వారా నామినేషన్లు ఆహ్వానిస్తున్నట్లు కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల ఽ వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఎవై. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం, సాధికారత, సమగ్రాభివృద్ధికి విశేష కృషి చేసిన వారిని సత్కరించేందుకు భారత ప్రభుత్వం ఈ అత్యున్నత పురస్కారాలను అందజేస్తోందని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రతిభ , దివ్యాంగుల సాధికారతకు కృషి చేస్తున్న సంస్థలు అనే విభాగాలలో ఈ నామినేషన్లను స్వీకరిస్తున్నారు.?చివరి తేదీ: ఆన్‌లైన్ దరఖాస్తులను 31 జూలై, 2026 లోపు సమర్పించాల్సి ఉంటుంది.అధికారిక రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అర్హతలు, మార్గదర్శకాల పూర్తి వివరాలు ఈ పోర్టల్‌లోనే అందుబాటులో ఉన్నాయి.?కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ఈ పురస్కారాల గురించిన సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులైన అభ్యర్థులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఽ జిల్లా మేజిస్ట్రేట్ కోరినట్లు సహాయ సంచాలకులు తెలిపారు.

# రిజిస్ట్రేషన్ల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కాకినాడలో దస్తావేజు లేఖర్ల భారీ ఆందోళన

**జీవో 396ను రద్దు చేయాలని డిమాండ్**



కాకినాడ సిటీ జూలై 7 జి ఎస్ బి వార్త : రిజిస్ట్రేషన్ల వ్యవస్థను ప్రైవేటీకరిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 396ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాకినాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖరుల సంఘం ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల సంఘం ప్రెసిడెంట్ సిహెచ్. గోవిందరావు మాట్లాడుతూ, దశాబ్దాలుగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నమ్ముకుని వేలాది మంది లేఖర్లు, స్టాంప్ వెండర్లు, వారి కుటుంబాలు జీవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి భారీగా ఆదాయాన్ని తెచ్చిపెట్టే రిజిస్ట్రేషన్ల శాఖను ప్రైవేట్ సంస్థలకు లేదా థర్డ్ పార్టీ ఏజెన్సీలకు అప్పగించే ప్రతిపాదనలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ వల్ల సామాన్య ప్రజలపై సేవా రుసుముల (సర్వీస్ చార్జీలు) భారం విపరీతంగా పెరుగుతుందని, భూముల కొనుగోలు, అమ్మకాలు సామాన్యుడికి భారం అవుతాయని హెచ్చరించారు. అత్యంత కీలకమైన భూముల రికార్డులు, ప్రజల వ్యక్తిగత దస్తావేజుల డేటా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తే అక్రమాలు జరిగే అవకాశం ఉందని, ఇది శాంతిభద్రతల సమస్యలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే కాకినాడ జిల్లావ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల బంద్ నిర్వహించడంతో పాటు, నిరవధిక సమ్మెకు దిగుతామని ప్రతినిధులు స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బి.జె. ప్రసాద్, పారుపూడి ప్రసాదరావు, ధూళిపూడి సతీష్, జాడ అప్పలరాజు యాదవ్, గేసాల శీను, బి.వి.వి. సత్తిబాబు, డీకే మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర పేపర్ లిమిటెడ్-కడియం యూనిట్ యాజమాన్యం నిరంకుశ వైఖరిని వెంటనే విరమించుకోవాలి

**తొలగించిన కాంట్రాక్టు కార్మికులను, సస్పెండ్ చేసిన పర్మినెంట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి -- సీఐటీయూ**




రాజమహేంద్రవరం:- జులై 7 (జి ఎస్ బి వార్త) : ఆంధ్ర పేపర్ లిమిటెడ్ కడియం యూనిట్ యాజమాన్యం అవలంబిస్తున్న నిరంకుశ, కార్మిక వ్యతిరేక వైఖరి కారణంగా గత 72 రోజులుగా కార్మికులు ఆందోళన కొనసాగించడం అత్యంత దురదృష్టకరం అని జ×ుఖ రాష్ట్ర కమిటి సభ్యులు టి.అరుణ్ మీడియా సమావేశంలో తెలిపారు. స్థానిక శ్యామల సెంటర్ CITU కార్యాలయం మీడియా సమావేశంలో జ×ుఖ రాష్ట్ర కమిటి సభ్యులు టి.అరుణ్, CITU తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ , సిఐటియు జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమారాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కడియం పేపర్ మిల్లు కాంట్రాక్ట్ కార్మికులు వేతనాలు పెంచాలని కోరినందుకే 59 మంది కాంట్రాక్టు కార్మికులను అక్రమంగా ఉద్యోగాల నుంచి తొలగించడం యాజమాన్యం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అంతేకాకుండా, కాంట్రాక్టు కార్మికుల న్యాయమైన సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినందుకు 11 మంది పర్మినెంట్ కార్మికులకు అక్రమంగా చార్జిషీట్లు జారీ చేసి సస్పెండ్ చేయడం కార్మిక హక్కులపై ప్రత్యక్ష దాడి అని తెలిపారు. జిల్లాకు చెందిన మంత్రి కందుల దుర్గేష్ , రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కార్మిక శాఖ మంత్రి సుభాష్ ఇతర ప్రజాప్రతినిధులు సైతం యాజమాన్యం వైఖరి సరికాదని, తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సూచించినప్పటికీ, యాజమాన్యం మొండి వైఖరితో వ్యవహరించడం తీవ్రంగా ఖండనీయమైనధని అన్నారు. ఇదిలా ఉండగా, పరిశ్రమలో యాజమాన్యం అనేక కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తోంది. ఉత్పత్తి ప్రక్రియ (ప్రాసెస్) విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులను పనిచేయించడం, వారికి పర్మినెంట్ కార్మికులతో సమాన పనికి సమాన వేతనం చెల్లించకపోవడం, ఓవర్‌టైమ్ పనిచేసినప్పటికీ చట్టప్రకారం చెల్లించాల్సిన డబుల్ వేతనం ఇవ్వకపోవడం, నైపుణ్యం (స్కిల్డ్) కలిగిన పనులు చేయించుకుని కూడా అన్‌స్కిల్డ్ వేతనాలు చెల్లించడం, శాశ్వత స్వభావం గల పనుల్లో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకుండా కొనసాగించడం వంటి అనేక చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడుతోంది అని వివరించారు. ఇలాంటి తీవ్రమైన చట్ట ఉల్లంఘనలకు పాల్పడుతున్న యాజమాన్యం, కార్మికులు న్యాయమైన వేతన పెంపుదల కోరడమే నేరమన్నట్లుగా వారిని ఉద్యోగాల నుంచి తొలగించడం అత్యంత అన్యాయమైన, ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యఅని అన్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని సీఐటీయూ తూర్పు గోదావరి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. యాజమాన్యం వెంటనే తన మొండి వైఖరిని విరమించుకొని, తొలగించిన 59 మంది కాంట్రాక్టు కార్మికులను, సస్పెండ్ చేసిన 11 మంది పర్మినెంట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవడంతో పాటు, అక్రమ లాకౌట్ కాలానికి కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు కార్మికుల న్యాయమైన పోరాటానికి సంఘీభావం ప్రకటించి మద్దతు ఇవ్వాలని కోరారు. యాజమాన్యం ఇప్పటికైనా తన మొండి వైఖరిని మార్చుకోకపోతే, జిల్లాలోని అన్ని ప్రజాస్వామిక శక్తులను కలుపుకొని మరింత విస్తృత స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చ రించారు.

# అనపర్తి నియోజకవర్గానికి టిడిపి ఇంఛార్జి నియామకం కోసం కసరత్తు

అనపర్తి జూన్ 7 ( జిఎస్ బి వార్త) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ఆయా స్థానాలలో బిజెపి, జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీకి ఇంఛార్జి నియామకానికి కసరత్తులు మొదలుపెట్టింది.టిడిపి అధిష్టానం. ఈ నేపథ్యంలో అనపర్తి నియోజకవర్గం లో టిడిపికి ఎవరిని ఇన్చార్జిగా నియమిస్తే బాగుంటుంది అని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, మండల, గ్రామ శాఖ అధ్యక్షుల అభిప్రాయం తెలుసుకునేందుకుగాను మంగళవారం పార్టీ తరఫున ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మాజీ మంత్రి,శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు , జిల్లా టిడిపి అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి,నియోజవర్గ పరిశీలకులు సురేష్ అనపర్తి నియోజకవర్గం చేరుకున్నారు. బలబద్రపురం ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ అభిప్రాయ సేకరణ సమావేశంలో నియోజకవర్గం చెందిన నాలుగు మండలాలకు సంబంధించిన అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్చార్జులు, మండల పార్టీ అధ్యక్షులు అందరూ యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి కి టిడిపి ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం పలువురు నాయకులతో విడిగా సమావేశమై ఇన్చార్జి గురించి పార్టీ పెద్దలు అభిప్రాయ సేకరణ చేయడం జరిగింది. వాటన్నిటినీ పరిగణలోకి తీసుకొని రేపు చంద్రబాబు నాయుడు ని కలిసి తమ నివేదిక సమర్పిస్తామని వారు తగు నిర్ణయం తీసుకుంటారని పార్టీ పెద్దలు తెలిపారు . అనపర్తి నియోజకవర్గానికి నల్లమిల్లి మూలారెడ్డి చేసిన సేవలుబి తెలుగుదేశం పార్టీ ఎదుగుదల కోసం పాటుపడ్డ విధానం అనంతరం నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గడచిన 12 ఏళ్లుగా పార్టీ కోసం పోరాడిన వైనం .. అయన బిజెపిలోకి వెళ్లిన తర్వాత నల్లమిల్లి మనోజ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను నడిపిస్తూ పార్టీ అభివృద్ధి కోసం గడిచిన రెండేళ్లుగా కష్టపడుతున్న విధానం గురించి ఈ సభలో వక్తలు కొనియాడారు.

# న్యాయవాదుల దీక్షకు ఎమ్మెల్యే సంఘీభావం

అనపర్తి జూన్ 7 (జి ఎస్ బి వార్త ) : అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో ప్రభుత్వం వెంటనే న్యాయవాదుల అందరికీ పరిరక్షణ బిల్లును ప్రవేశపెట్టి - చట్టాన్ని వెంటనే అమలు చేయాలని,జూనియర్ న్యాయవాదులకు రూ.10,000/- స్టైఫండ్ ను మంజూరు చేయాలని, న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అనపర్తి బార్ అసోసియేషన్ చేపట్టిన ఒక రోజు నిరాహార దీక్షకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిసంఘీభావం తెలిపారు. డిమాండ్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి నెరవేర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు.

# కండవిల్లి ఏలీయా ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్32 వ ఆవిర్భావ దినోత్సవం




ముమ్మిడివరం జులై 07 ( జియస్ బి వార్త) : ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధి పోలమ్మ చెరువు గట్టున ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు లంక వరప్రసాద్ మాదిగ అధ్యక్షులు కండవిల్లి ఏలీయా ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం మరియు మహాజన నేత, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సోదరుడు పృధ్వీ రాజు, జనసేన పార్టీ నాయకులు గుద్దటి జమ్మి , టిడిపి కాట్రేనికోన ఇంచార్జ్ పవన్, రాష్ట్రా అధ్యక్షుడు నలామాటి లంకరాజు హాజరవ్వారు. ఎమ్మార్పీఎస్ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అన్నంపల్లి వరకు ప్రధాన రహదారిపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు లంక బాలయోగి మాదిగ, మండల అధ్యక్షుడు చెట్ల సురేష్ మాదిగ, ఆర్గనైజింగ్ కమిటీ జ్యోతి బాబు, కన్నబాబు, వినోద్, శ్రీనివాసరావు మరియు 21 గ్రామాల ఎమ్మార్పీఎస్అద్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళలు అన్ని గ్రామాల యువత పాల్గొన్నారు.

# ప్రశ్న రావణ్ పై కూటమి ప్రభుత్వం చేస్తున్న కక్షపూరిత చర్యలు వెంటనే ఆపాలి.....

## ప్రశ్ననిస్తే వారిపై కేసులు పెట్టడం చాలా హేయమైన చర్య



ఐ. పోలవరం జులై 07 ( జియస్ బి వార్త) : ఐ పోలవరం మండలం మాల మహానాడు “.. ది. 7,7,.2026 మంగళవారం మండల మాల మహానాడు అత్యవసర సమావేశం పాత ఇంజరం అంబేద్కర్ పెద్ద విగ్రహం వద్ద మండల మాల మహానాడు అధ్యక్షులు రేవు శ్రీను అధ్యక్షతన జరిగింది ఇటీవల యూట్యూబర్ ప్రశ్న రావణ్ పై కూటమి ప్రభుత్వం దళితులపై వివక్ష మరియు దాడుల గురించి విమర్శనాపూర్వకంగా మాట్లాడినందుకు ఆయనను కక్షపూరితంగా అరెస్టు చేస్తూ యువత కేసులలో ఆయనను ఇబ్బంది లఘు కురిసేస్తూ రాజ్యాంగ విరుద్ధంగా ఆయనను హింసాపూర్వకంగా సభ్యసమాసం సిగ్గుపడే విధంగా ఓటమి ప్రభుత్వం ప్రార్థిస్తుందని రావణను వెంటనే విడుదల చేయకపోతే మాల మహానాడు ఆధ్వర్యంలో త్వరలో కార్యచరణ చేస్తామని నాయకుల హెచ్చరించారు ఈ సమావేశంలో వడ్డీ గౌతమ్ మొలపర్తి శ్రీను మట్ట గగన వీరుడు సాధనాల బాబురావు గెల్ల శ్రీను మాదేటి పండు పండు విజయ్ కుమార్ ఉండ్రు లవ రాజు తదితరులు పాల్గొన్నారు

# అధిక లోడు లారీలపై ఉక్కుపాదం

## 65 టిప్పర్లు సీజ్ చేసిన కాకినాడ ఆర్టీఓ అధికారులు




కాకినాడ సిటీ జులై 7 జి ఎస్ బి వార్త : నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై కాకినాడ రోడ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులు ఉక్కుపాదం మోపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన తనిఖీల్లో సుమారు 65 టిప్పర్ లారీలను సీజ్ చేసినట్లు జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ శ్రీధర్ వెల్లడించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రైవర్లను గుర్తించి, వాహనాలను సీజ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ చట్టం కింద కేసులు నమోదు చేస్తాం.జిల్లాలోని సుమారు 1,652 స్కూలు బస్సులను తనిఖీ చేశాం. నిబంధనలు పాటించని, కనీస సౌకర్యాలు లేని బస్సులకు నోటీసులు జారీ చేశాం. అతివేగంతో వెళ్లే, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి, వాటి యజమానులకు కౌన్సిలింగ్ ఇస్తున్నాం.?రూ. 15 వేల పారితోషికం: రోడ్డు ప్రమాదాల బారిన పడిన బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి రూ. 15,000 పారితోషికం అందిస్తున్నాం. మరణాల రేటును తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు, అవగాహన కార్యక్రమాలు ప్రవేశపెట్టినప్పటికీ ప్రమాదాలు తగ్గకపోవడం విచారకరం.?వాహనదారులకు సూచనలు: ఒత్తిడితో, సరైన విశ్రాంతి లేకుండా ప్రయాణాలు చేయడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదకరమైన మలుపుల వద్ద జాగ్రత్తగా వాహనాలు నడపాలి. ప్రమాదం అనేది ఒక్క వ్యక్తికే పరిమితం కాదు, అది ఒక కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తుందని వాహనదారులు గ్రహించాలి. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్ట్ అధికారి మురళీకృష్ణతో పాటు పలువురు రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తం

## బీఎస్పీ నేత జుత్తుక నాగేశ్వరరావు విమర్శ




జగ్గంపేట జులై 07: జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జగ్గంపేటలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ జిల్లా అడ్వైజర్, జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి జుత్తుక నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు.ప్రత్యేక అధికారులను నియమించి రెండు నెలలు గడుస్తున్నప్పటికీ గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆయన ఆరోపించారు. గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి దారుణంగా మారిందని, ఎక్కడ చూసినా మురికి కాలువలు, పేరుకుపోయిన చెత్త కనిపిస్తున్నాయని అన్నారు. చిన్నపాటి వర్షానికే జగ్గంపేట నియోజకవర్గ కేంద్రం నీటమునిగే పరిస్థితి నెలకొనడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.ప్రత్యేక అధికారుల బాధ్యతలు, విధివిధానాలపై స్పష్టత లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామసచివాలయాల్లో ఏ విషయంపై ప్రశ్నించినా “ప్రత్యేక అధికారులను అడగండి” అనే సమాధానం వస్తోందని, దీంతో ప్రజలకు సరైన సేవలు అందడం లేదని అన్నారు.అదేవిధంగా, జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా లేఔట్లు వేస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దీనివల్ల పంచాయతీల ఆదాయానికి తీవ్ర నష్టం జరుగుతోందని, అక్రమ లేఔట్లపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

## సీఐటీయు డిమాండ్ - జులై 31న ‘చలో కలెక్టరేట్’ను జయప్రదం చేయాలని పిలుపు




కాకినాడ రూరల్ జులై 7 జి ఎస్ బి వార్త : ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని, గతంలో జరిగిన చర్చల ఒప్పంద జీవోలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆశాడే సందర్భంగా పండూరు పీహెచ్‌సీ వద్ద సీఐటీయు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ మార్చి 5వ తేదీన రాష్ట్ర అధికారులు, గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు మరియు యూనియన్ రాష్ట్ర ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలకు సంబంధించిన జీవోలు, సర్క్యులర్లను వెంటనే ప్రభుత్వం జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లతో రోజువారీ అత్యవసర సేవలతో పాటు, అదనంగా బీఎల్ఓ డ్యూటీలు కూడా చేయించడం అసాధ్యమని ఆమె పేర్కొన్నారు. జిల్లా అధికారులు స్పందించి ఆశా వర్కర్లకు బీఎల్ఓ డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అత్యవసర సేవలు పక్కన పెట్టి మరీ బీఎల్ఓ సర్వేలు చేయాలంటూ అధికారులు చేస్తున్న వేధింపులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.

జులై 31న చలో కలెక్టరేట్: రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 31వ తేదీన నిర్వహించబోయే ‘చలో కలెక్టరేట్’ ధర్నాను జయప్రదం చేయాలని పద్మ పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్లందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పీహెచ్‌సీ నాయకులు కర్రీ వెంకటలక్ష్మి, మణి, సుగుణ, చంటమ్మ, నూకరత్నం, విజయలక్ష్మి, సూర్య కుమారి, నాగలక్ష్మి, సుబ్రమణ్యం, సురేకాంతం, నవ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

## సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు



కాకినాడ సిటీ జులై 7 జి ఎస్ బి వార్త : పోలీసులతో సమానంగా విధుల్లో శ్రమిస్తున్న హోంగార్డుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 15 వేల మంది హోంగార్డులుండగా, మరో 2 వేల నుండి 3 వేల పోస్టులు భర్తీ చేయాల్సి ఉందన్నారు. ఇందులో 1,500 నుండి 1,800 మంది వరకు మహిళా హోంగార్డులు ఉన్నారని, ఒక్క కాకినాడ జిల్లాలోనే 918 మంది పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. హోంగార్డులకు నెలకు రూ. 21,300 వేతనం (రోజుకు



రూ. 710) కాగితాల్లో ఉన్నప్పటికీ, వెల్ఫేర్ మరియు అసోసియేషన్ ఫండ్స్ కటింగ్స్ పోను చేతికి రూ. 20,800 మాత్రమే అందుతోంది. బడ్జెట్, సర్వర్ సాకులతో ఈ జీతాలు ప్రతి నెలా 10 నుండి 15 రోజులు ఆలస్యంగా రావడం వల్ల వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయి. సెలవుల నిరాకరణ: చట్టపరంగా వీరు ‘స్వచ్ఛంద సేవకులు’ కావడంతో ‘పని లేకపోతే జీతం లేదు’ అనే నిబంధన అమల్లో ఉంది. వీరికి కనీస క్యాజువల్, మెడికల్ లీవ్స్ లేవు. కనీసం మహిళా హోంగార్డులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కూడా ఇవ్వకపోవడం అమానవీయం. ఉమ్మడి రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లయినా ఏపీ, తెలంగాణల మధ్య పరస్పర బదిలీల కోసం ఎదురుచూస్తున్న 400 మంది హోంగార్డుల ఫైల్‌ను రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తొక్కిపెట్టడం తీవ్రమైన ఉల్లంఘన. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం “సమాన పనికి సమాన వేతనం” సూత్రాన్ని అమలు చేస్తూ, పోలీసులతో సమానంగా కనీస బేసిక్ పే ం డీఏ అందించాలి. దశాబ్దాలుగా సేవ చేస్తున్న హోంగార్డులను క్రమబద్ధీకరించి, ఉద్యోగ భద్రత కల్పించాలి. ఏకపక్ష తొలగింపులు, కక్షసాధింపు బదిలీలను అరికట్టాలి. ప్రతి నెలా 1వ తేదీనే నేరుగా బ్యాంక్ ఖాతాల్లో వేతనాలు పడేలా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాలి. మహిళా సిబ్బందికి ప్రసూతి సెలవులతో పాటు, అందరికీ వేతనంతో కూడిన క్యాజువల్, మెడికల్ సెలవులు మంజూరు చేయాలి. విధి నిర్వహణలో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ప్రక్రియను సరళతరం చేయాలి. హోంగార్డుల హక్కుల రక్షణకై ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక జీవో (G.O.) విడుదల చేయాలని రమణరాజు డిమాండ్ చేశారు.

# క్షేత్రస్థాయిలో జనసేన బలోపేతానికి చర్యలు

## ఎమ్మెల్యే పంతం నానాజీ .




కాకినాడ సిటీ జులై 7 జి ఎస్ బి వార్త : కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా 3,500 మందితో జనసేన నాయకుల నుండి దరఖాస్తులు సేకరిస్తున్నామని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నన్ను చంపేస్తామని బెదిరింపు కాల్స్ వస్తున్నాయని అన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నింటినీ నాశనం చేసిందని ఆరోపించారు. వైసీపీ పార్టీ హయాంలో “క్రైమ్‌ను లీగల్” చేసి అరాచక శక్తులను పెంచి పోషించారన్నారు.జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి పునాదులు వేసుకుంటున్నారని భవిష్యత్తులో సీఎం స్థానాన్ని అధిరోహిస్తారని జోస్యం చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలస్ కనుసన్నల్లోనే కుట్రలు జరుగుతున్నాయని అందులో భాగంగా.. మతాలు మధ్య చిచ్చు పెట్టే. వారు ఎక్కువ అయ్యారన్నారు.ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ‘రావణ్’ అనే వ్యక్తి వెనుక తాడేపల్లి ప్యాలెస్ (వైఎస్ జగన్ నివాసం) హస్తం ఉందని తమకు ఇంటెలిజెన్స్ సమాచారం ఉందన్నారు. అసలు హిందూ ధర్మంలో ‘రావణుడు’ అనే పేరు ఎవరూ పెట్టుకోరని, ఆ పేరులోనే అతను ఎలాంటి వాడో అర్థమవుతుందన్నారు.సమ్మక్క-సారక్క వంటి పవిత్రమైన మేజార్టీ వర్గాల సంఘాలను, హిందూ ధర్మాన్ని కించపరిచేలా గత రెండు నెలలుగా వీరంతా పెద్ద కుట్ర ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. దేశద్రోహ చర్యలకు పాల్పడిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేస్తే, వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా “హే రామ్” అంటూ స్పందించడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.సొంత తల్లిని, చెల్లిని ఇంటి నుండి గెంటేసిన వ్యక్తికి “హే రామ్” అనే అర్హత జగన్‌కు లేదన్నారు. వైసీపీ పార్టీ హయాంలో డాక్టర్ సుధాకర్, ఇతర దళితులు పైన దాడి జరిగినా ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై , జడ శ్రవణ్ పార్టీ ఏమైందో ఆ విషయాలపై గానీ జగన్ ఎప్పుడైనా సమాధానం చెప్పారా అని ప్రశ్నించారు.వైసిపి హయాంలో సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల ప్రతిష్టను కూడా నాశనం చేసిన ఘనత దక్కుతుందన్నారు.తనకు కొద్ది రోజులుగా గుర్తుతెలియని వ్యక్తుల నుండి ప్రాణభీతి కలిగిస్తూ, చంపేస్తామంటూ అనేక బెదిరింపు కాల్స్ వస్తున్నాయని అన్నారు. ఇప్పటిదాకా పార్టీ నిర్మాణ పనుల్లో, వేరే పనుల్లో మునిగి ఉండి వీటిపై దృష్టి పెట్టలేదని,ఇలాంటి అరాచక శక్తులను ఒక్కొక్కరినీ ఏరిపారేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి విచ్చలవిడి ధన బలంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.పవన్ కళ్యాణ్ ఫ్యామిలీని టార్గెట్ చేస్తూ పాత క్లిప్పింగులను సోషల్ మీడియాలో తిప్పుతున్నారు..”ఆ పాత క్లిప్పింగులు మళ్ళీ సోషల్ మీడియాలో రిపీట్ కావద్దని, మరోసారి పవన్ కళ్యాణ్ కుటుంబంపై మాట్లాడితే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేఎన్టీయూకే యూసీఈకే ప్రాంగణంలో ఘనంగా ‘వన మహోత్సవం’



కాకినాడ సిటీ జులై 7 జి ఎస్ బి వార్త : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ (జేఎన్టీయూకే) యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (యూసీఈకే)లో మంగళవారం వన మహోత్సవ మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. యూసీఈకే ఎన్ఎస్ఎస్ యూనిట్లు, ఓఎన్జీసీ లిమిటెడ్ (కాకినాడ) మరియు ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం పీజీ బ్లాక్ ఎదుట ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ ప్రొ.సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, మొక్కలు నాటి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో, పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన జీవితంలో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపేందుకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని పిలుపునిచ్చారు.? ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జి.శ్యామ్కుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. రమణాజీ, యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.వి.ఎస్.వి.కిరణ్మయి, యూనిట్-3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.పి. వీరలక్ష్మి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా సమన్వయం చేశారు. యూసీఈకే ప్రిన్సిపాల్ ప్రొ.కె. పద్మరాజు, విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ ?కార్యక్రమం ముగింపులో, పర్యావరణాన్ని పరిరక్షించడానికి మరియు భావితరాలకు సుస్థిరమైన భవిష్యత్తును అందించడానికి తమ వంతు కృషి చేస్తామని పాల్గొన్న వారందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు.

# ‘పవన్ కళ్యాణ్ పర్ఫెక్ట్ పొలిటీషియన్..

(1వ పేజీ తరువాయి) పర్ఫెక్ట్ పొలిటీషియన్ అన్న ఆయన.. చంద్రబాబు నాయుడు గొప్ప అడ్మినిస్ట్రేటర్ అని కొనియాడారు. శత్రువును కూడా క్షమించి, ఆదుకునే గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర రెడ్డి అని వేణుస్వామి అన్నారు. తాను భవిష్యత్తుల్లో రాజకీయాల్లోకి వచ్చేది ఇప్పుడే చెప్పలేనన్నారు. జాతక రీత్యా తనకు రాజకీయ యోగం ఉందన్నారు. ఎమ్మెల్యేల పునర్విభజన జరిగి, నియోజకవర్గాల సంఖ్య పెరిగితే తనకు, తన భార్యకు కొన్ని ఆప్షన్స్ ఉన్నాయని ఆయన చెప్పారు. ఇప్పటికైతే తనకు పొలిటికల్ ఇంట్రెస్ట్ లేదని.. తాను కింగ్ మేకర్ కావడానికి ఇష్టపడతానని, కింగ్ కావడానికి కాదని ఆయన చెప్పారు. రాజ యోగుల కంటే రాజ భోగులు కావడమే బెటర్ అన్నారు. “తెలుగు రాష్ట్రాల్లో ఉండాలంటే డబ్బు సంపాదనే ఫస్ట్ ప్రియారిటీగా ఉండాలి. ఇంకెవర్నీ పట్టించుకోకండి. ఎవర్నీ ఎవరూ విమర్శించే శుద్ధ పూసలు తెలుగు రాష్ట్రాల్లో లేరు, ఉండబోరు. ఎవరైనా మిమ్మల్ని విమర్శించొచ్చు. కానీ మీరు పట్టించుకోకండి, మీ పని మీరు చేసుకుంటూ పొండి. ఒక్కోసారి మెసేజ్ ఇవ్వకపోవడం కూడా మెసేజ్ అవుతుంది. పీవీ నర్సింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో ఆయన ఫోన్లకు రెస్పాండ్ కాకుండా సైలెంట్‌గా ఉన్నారు. ఆయన దగ్గర సెక్రటరీగా పని చేసిన పీవీఆర్కే ప్రసాద్ వచ్చి ఇలా సైలెంట్‌గా ఉంటున్నారేంటి సార్ అని అడిగితే.. సైలెన్స్‌గా ఉండటం కూడా ఒక నిర్ణయమే అని ఆయన బదులిచ్చారు. ఒక్కోసారి సైలెన్స్ కూడా నిర్ణయమే. ఆడవాళ్ల మాట వింటే మీ జీవితం బాగుంటుంది” అని వేణు స్వామి చెప్పారు. రాబోయే కాలంలో ఎవరూ ఊహించని పెను సంచలనాలు భారతదేశంలో జరగబోతున్నాయని ఆయన చెప్పుకొచ్చారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్జేడీకి వినతిపత్రం

**ప్రభుత్వ నిబంధనలు పాటించని అన్నవరం సెయింట్ మేరీస్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ .**



కాకినాడ సిటీ జూలై 7 జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా శంకవరం మండలం అన్నవరం గ్రామంలోని సెయింట్ మేరీస్ ప్రైవేట్ పాఠశాల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘిస్తే పాఠశాలను తక్షణమే మూసివేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ కాకినాడ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి గారిని కలిసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు మాట్లాడుతూ, సెయింట్ మేరీస్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యంపై కింది అంశాలపై సమగ్ర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. పాఠశాల ఏ సొసైటీ పేరు మీద రిజిస్టర్ అయింది, ప్రస్తుతం అదే సొసైటీ నిర్వహిస్తోందా లేదా అనే దానిపై స్పష్టత లేదు. అలాగే నర్సరీ, LKG, UKG తరగతులకు విద్యాశాఖ నుండి ఎలాంటి అనుమతులు ఉన్నాయో పరిశీలించాలి. ప్రభుత్వం అనుమతించిన తరగతి గదుల కంటే ఎక్కువ గదుల్లో క్లాసులు నిర్వహిస్తున్నారు. భవన పటిష్టత ధృవీకరణ పత్రం (Fitness Certificate), పూర్తిస్థాయి ల్యాబ్ సౌకర్యాలు మరియు విద్యార్థులకు అవసరమైన ఆటస్థలం ఈ పాఠశాలలో లేవు. పాఠశాలలో ఫైర్ సేఫ్టీ (అగ్నిమాపక శాఖ) అనుమతులు ఉన్నాయో లేదో తనిఖీ చేయాలి. విద్యార్థుల బస్సులను నిలపడానికి ట్రాఫిక్ పోలీస్ నిబంధనల ప్రకారం ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదేశాల ప్రకారం పాఠశాల ఆవరణలో వసూలు చేసే ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించడం లేదు. నిబంధనల ప్రకారం తల్లిదండ్రుల సమక్షంలో ఫీజుల కమిటీ వేయలేదు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ ఆవరణలోనే పుస్తకాలు విక్రయిస్తుండగా.. ఇటీవల మండల విద్యాశాఖాధికారి ఆ గదిని సీజ్ చేశారు. ఆ పుస్తకాలను వెంటనే కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్‌కు అప్పగించాలి. పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయుల విద్యార్హతలను పరిశీలించి, అర్హత లేని వారిని తక్షణమే విధుల్లోంచి తొలగించాలి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న సెయింట్ మేరీస్ పాఠశాల గుర్తింపును రద్దు చేసి, వెంటనే మూసివేయాలని ఎస్ఎఫ్ఐ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు గమినివేలు, కరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి పుష్పం శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు

# ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతులు, 117 కొత్త గేట్ల ఏర్పాటుకు రూ.150 కోట్లు

**వచ్చే వారం సీఎం చేతుల మీదుగా పనుల ప్రారంభం - - రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు**





ధవళేశ్వరం(జిఎస్ బి వార్త) : ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతులు, 117 కొత్త గేట్ల ఏర్పాటుకు రూ.150 కోట్లతో పనులను ప్రారంభిస్తున్నామని, వచ్చే వారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం ధవళేశ్వరం బ్యారేజ్ పై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, రాష్ట్రానికి జలవనరుల శాఖ అత్యంత కీలకమని అన్నారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో రూ.18 వేల కోట్ల బిల్లులు బకాయిలుగా మిగిలాయని ఆరోపించారు. అయినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించి ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతోందన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్ల పరిస్థితిపై నిపుణులు హెచ్చరించినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఫలితంగా 2024లో 19వ గేటు కొట్టుకుపోయి 105 టీఎంసీల నీరు వృథా అయిందన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం వేగంగా స్పందించి గేటును పునర్నిర్మించి 80 టీఎంసీల నీటిని కాపాడిందని వివరించారు. అలాగే శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు రూ.250 కోట్లు కేటాయించి పనులు చేపట్టగా, గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్ల పనులను కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ గోదావరి జిల్లాల జీవనాడి అని, దీని ద్వారా తాగునీటితో పాటు సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. బ్యారేజీ గేట్లు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని నిపుణులు హెచ్చరించినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. 2015లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో 175 గేట్లలో 58 గేట్లను రూ.32 కోట్లతో మార్చిన విషయాన్ని గుర్తుచేసిన మంత్రి, ఇప్పుడు మిగిలిన 117 గేట్లను రూ.150 కోట్లతో పూర్తిగా పునర్నిర్మిస్తున్నట్లు తెలిపారు. వచ్చే సాగు సీజన్ నాటికి ఈ పనులను పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. గోదావరి జిల్లాల రైతులకు భద్రత, భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి విడుదల చేసిన 36 ప్రాజెక్టుల ఇరిగేషన్ క్యాలెండర్‌లో గోదావరి డెల్టా ఆధునికీకరణ కూడా ఉందన్నారు. ఉమ్మడి ఐదు గోదావరి జిల్లాల్లో డ్రెయిన్లు, కాలువల వ్యవస్థను రూ.14 కోట్లతో శాశ్వత ప్రాతిపదికన మెరుగుపరుస్తామని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో, ఎల్‌నినో (జుశ్రీ చీఅశీ) ప్రభావం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా "జలధార--జలహారతి" కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిపాదించి అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో నీటి వనరుల సమర్థ నిర్వహణ, సాగునీటి భద్రత, తాగునీటి లభ్యతను నిరంతరం మెరుగుపరచాలనే ప్రభుత్వ నిబద్ధతకు ఈ కార్యక్రమం నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. మంత్రి వెంట ఇరిగేషన్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

**సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారధి**



విజయవాడ (జిఎస్ బి వార్త) : జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, పెన్షన్, హైపవవర్ కమిటీ, మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటుతో పాటు ఇతర జర్నలిస్టుల సమస్యల్ని వెంటనే పరిష్కరిస్తామని సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారధి హామీ యిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పై ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) ప్రతినిధివర్గం మంగళవారం సచివాలయంలో మంత్రిని కలిసింది. ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో మార్చి4న విజయవాడలో జరిగిన జర్నలిస్టుల మహాప్రదర్శనలో మంత్రి ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ పరిష్కరించిన హామీల విషయంలో కృతజ్ఞతలు తెలిపింది. మిగతా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాటిని వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేసింది. దానిని శ్రద్ధగా చదివి నోట్ చేసుకున్న మంత్రి పార్థసారధి గౌరవ ముఖ్యమంత్రితో చర్చించి అతిత్వరలోనే మీ డిమాండ్లను అమలు చేసేలా కృషి చేస్తానని అన్నారు. మంత్రిని కలిసిన ప్రతినిధివర్గంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు, ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా గౌరవాధ్యక్షులు కలిమిశ్రీ, ఆంధ్రప్రదేశ్ చిన్న, మధ్యతరహా దినపత్రికలు, పీరియాడికల్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఖాన్, స్టేట్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వై.డి. ఆనంద్ వున్నారు.

## నూరుశాతం సర్ నమోదుకు సహకరించాలి : ఎమ్మెల్యే

సామర్లకోట, జూలై 7, జి ఎస్ బి వార్త : ప్రస్తుతం జరుగుతున్న సర్ సర్వేలో ప్రజలందరూ భాగస్వాములై నూరుశాతం నమోదులు పూర్తి అయ్యేలా సహకరించాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. సామర్లకోట పట్టణంలో జరుగుతున్న సర్ ప్రక్రియను పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం పరిశీలించారు. అయోధ్యరామపురం లో బిఎల్వో లతో ఆయన మాట్లాడి సర్ ప్రక్రియ, నమోదు అవుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా సర్ ప్రక్రియ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరు సర్ ప్రక్రియ లో పాల్గొని తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. అలాగే బిఎల్ఓ లు ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సర్ ప్రక్రియ పారదర్శకతతో నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడబాల కుమారస్వామి, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, తాతపూడి అరుణ్ వంశీ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కబడ్డీ కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు

సామర్లకోట, జూలై 7, జి ఎస్ బి వార్త : జిల్లా కబడ్డీ అసోసియేషన్ కమిటీ ఏర్పాటుకు ఆసక్తి గల సీనియర్ క్రీడాకారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు కబడ్డీ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ దీనిలో పదవులు పొందేందుకు కబడ్డీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు అర్హులన్నారు. జిల్లా కమిటీలో పురుషులు, స్త్రీల విభాగాల్లో స్థానం సంపాదించేందుకు ఈనెల 20వ తేదీలోగా రాష్ట్ర కమిటీ కార్యదర్శి వై శ్రీకాంత్ కు గాని జిల్లా కార్యదర్శినైన తనకు గాని దరఖాస్తులు అందించవచ్చునన్నారు. పూర్తి వివరాలకు 9060234567, 9705753589 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు.

## శ్రీవారాహిమాత దీక్షా పీఠంలో ఆషాడం నుండి గుప్త నవరాత్రులు

**పవనానంద స్వామీజీ**



అన్నవరం, (జి యస్ బి వార్త),జూలై -7 : కాకినాడ జిల్లా అన్నవరం సమీపంలో గల వారాహి మాత దీక్షా పీఠంలో ఆషాడమాస ఉత్సవాలు పురస్కరించుకుని వారాహి మాత గుప్త నవరాత్రులు ప్రారంభం కానున్నట్లు పవనానంద స్వామీజీ పేర్కొన్నారు. గుప్త నవరాత్రులలో వారాహి అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం, హోమలు ,కుంకుమ పూజలు, అమ్మవారికి ప్రీతి పాత్రి అయిన రాత్రి వేళలో నిర్వహించు హోమ, జపాదులు వంటి కార్యక్రమాలతో అమ్మవారి గుప్త నవరాత్రులు నిర్వహిస్తామని శ్రీ పవనానంద స్వామీజీ తెలిపారు. శ్రీవారాహి మాత గుప్త నవరాత్రుల కార్యక్రమాలలో మొదటిరోజు అయిన అమావాస్య నాడు అమ్మవారికి 108 కళాశాలతో క్షీరాభిషేకం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్నవరం పరిసర ప్రాంతాల గ్రామాలలో గల మహిళా భక్తులు పసుపు, కుంకుమలతో, కళశాలతో గోపాలపట్నంకు చెందిన యడ్ల కోటేశ్వరరావు బ్రదర్స్ స్థల ప్రాంగణంలో చేయ తలపెట్టిన ఈ కార్యక్రమానికి వారాహి మాత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని కోరారు. ప్రతీరోజు రాష్ట్ర నలుమూలలో ఉన్న స్వామీజీలతో హోమ పూర్ణాహుతి కార్యక్రమం, ప్రవచన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలుతో నిర్వహిస్తామని, అమ్మవారి దీక్ష ఆచరించేవారు ప్రతీ ఒక్కరూ ముందుగా దీక్షా పీఠం వద్ద సంప్రదించాలని, ఈ దీక్ష వలన సకల అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు, ఉన్నత స్థాయి, ఆరోగ్యము, రాజ్యాధికారము, అకస్మిక ధన ప్రాప్తి సిద్ధిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగదుర్గ, అరవింద్, కార్తీక్, మణికంఠ, సుబ్రమణ్యం, సురేష్, అచ్చారావు, నాగరాజు, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ మోనటరింగ్ మెంబెర్ గా ఎం ఆర్ పి ఎస్ నాయకులు చాట్రా ఇమేనియేలు

కరప (జిఎస్ బి వార్త) : కరప మండలం వలసపాకల గ్రామానికి చెందిన టీడీపీ, ఎం ఆర్ పి ఎస్ నాయకులు చాట్రాయి ఇమ్మానియేల్ కు కూటమి ప్రభుత్వం నుండి జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ మోనటరింగ్ మెంబెర్ గా పదవి ఇచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం కాకినాడ రూరల్ పంతం నానాజీ ని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువా తో కృతజ్ఞతఅభినందన తెలిపారు . ఈ కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా,మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లా బత్తుల అప్పారావు కరప మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బండారుమురళి, మార్కెట్ కమిటీ ముద్రగడ రమేష్, మద్దూరి కొండబాబు, మొండి గోవిందు,పలివెల అనంత, రవికుమార్, తాతపూడి అప్పారావు, నేదునూరి చినబాబుతదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వి వి ఎస్ 35వ వసంతం...



యు కొత్తపల్లి జూలై 7(జి ఎస్ బి వార్త ) : మండల కేంద్రమైన కొత్తపల్లి లో వి వి ఎస్ విద్యాసంస్థలు నెలకొల్పి 35 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వి వివిఎస్ విద్యా సంస్థలలో మంగళవారం పండగ వాతావరణం సంతరించుకుంది. ఇంటర్మీడియట్ తో వివిఎస్ విద్యాసంస్థలు నెలకొల్పిన దివంగత మాజీ ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లబ్బాయి రెడ్డి విగ్రహాన్ని విద్యాశాఖ ప్రాంగణంలో ఏర్పాటు చేయగా బుల్లబ్బాయిరెడ్డి మనవడు అనిశెట్టి శివ భార్గవ్ రెడ్డి ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిఎస్ విద్యా సంస్థల స్పైడర్ మాన్ అని చెప్పి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి మండలం నుండి ఇతర ప్రాంతాలకు కళాశాల విద్యకు విద్యార్థులు వెళ్లే తరుణంలో ఈ ప్రాంతంలో కళాశాల నెలకొల్పితే అందరికీ అందుబాటులో ఉంటుందనే ఆకాంక్షతో ఇంటర్మీడియట్ తో ప్రారంభించి తదానంతరం నర్సరీ టు డిగ్రీ,బీఈడీ తదితర కళాశాలలో నెలకొల్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు 35 సంవత్సరాలుగా వీవీఎస్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసించి ఇతర కొలువులలో ప్రవేశించిన పూర్వపు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మండల ప్రజల అభిమానం వెలకట్టలేని అన్నారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సౌమ్య, వీవీఎస్ విద్యాసంస్థల ఉపాధ్యాయ, బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన పెన్డౌన్ కార్యక్రమం...




కోరుకొండ జూలై7 (జి ఎస్ బి వార్త) : సబ్ రిజిస్టర్ కార్యాలయంలో భూమి రిజిస్ట్రేషన్లు ప్రైవేటుకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 396 జీవోను రద్దు చేయాలని కోరుతూ కోరుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్ల రెండవ రోజు పెన్డౌన్ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యింది. గత రెండు రోజుల నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు ప్రక్రియలో లేఖర్లు పాల్గొనలేదు. ప్రభుత్వం స్పందించి తరతరాలుగా దస్తావేజుల లేఖన వృత్తిలో జీవిస్తున్నటువంటి లేఖర్ల కు న్యాయం జరిగేలాగా తగు చర్యలు తీసుకోవాలని సంఘం కోరింది. ఈ కార్యక్రమంలో పెదపాటి భీమరాజు (అధ్యక్షులు),కోట వెంకట సాయి చక్రధర్, (ఉపాధ్యక్షులు)కాకర్లపూడివెంకట సూర్యనారాయణ రాజు, యేడిద వెంకట సత్య రామకృష్ణ, వూర సుబ్రహ్మణ్యం,జాజుల శ్రీనివాసరావు(రాజా), మాదేపల్లివీరభద్రం,అనదాసుశ్రీనివాసు,శ్రీపాద వెంకటేశ్వరరావు,బలబద్రుని సాయి ప్రసాద్, పెద్దిరటటడ్ల జగదీష్,మంచాల కృపానందం, పుణ్యమూర్తుల వెంకట నరసింహారావు, అడబాలసూర్యనారాయణమూర్తి, మేడిపూడి గంగాధర్, వెలిసి రాజు, పడాల నాగేశ్వరరావు, నేతల ధనరాజు, నందూరి శ్రీనివాస్, ప్రగల్లపాటి సోమరాజు, శివ దంగేటి, రైతులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతికి అభిమానులు అందరూ తరలి రావాలి

యు కొత్తపల్లి జూలై 7(జి ఎస్ బి వార్త )స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా, ఉదయం 8 గంటలకు, యు కొత్తపల్లి మండలం,ఉప్పాడ సెంటర్ నందు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని వైయస్సార్సీ పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరుకావాలని కాకినాడ మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాద్ పిలుపునిచ్చారు.అనంతరం పిఠాపురం పట్టణం నియోజకవర్గ, కార్యాలయము నందు ఉదయం 9 గంటలకు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం పిఠాపురం పట్టణం మున్సిపల్ ఆఫీసు వద్ద ఉదయం 10డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుందని అనంతరం నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో పిఠాపురం వృద్ధ ఆశ్రమంలో జరుగు సేవా కార్యక్రమంలో పాల్గొంటామని ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీ కుటుంబ సభ్యులంతా తరలిరావాలని కాకినాడ మాజీ ఎంపీ వంగా గీత కోరారు.

Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## క్లైమాక్స్ దశలో వారణాసి.. సెట్స్‌పై మరో భారీ యుద్ధానికి సన్నాహాలు




భారతీయ సినిమా గురించి ప్రపంచవ్యాప్తంగా డిస్కషన్ జరిగినప్పుడు తప్పకుండా వినిపించే పేర్లలో ఎస్.ఎస్. రాజమౌళి ఒకరు. అంతర్జాతీయ వేదికలపై వరుస గౌరవాలు అందుకుంటూనే, మరోవైపు తన కొత్త ప్రాజెక్ట్ వారణాసిని పూర్తి చేసే దిశగా ఆయన వేగంగా అడుగులేస్తున్నారు. విదేశాల్లో ప్రశంసలు అందుకున్న వెంటనే మళ్లీ షూటింగ్‌పై పూర్తి దృష్టి పెట్టడం రాజమౌళి పని తీరుకు మరో ఉదాహరణగా మారింది. ప్రస్తుతం వారణాసి ప్రొడక్షన్ కీలక దశలోకి చేరింది. షూటింగ్ లో ఎక్కువ భాగం పూర్తవడంతో, మిగిలిన షెడ్యూళ్లను వేగంగా పూర్తి చేసేలా మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేశారు. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్‌కు కూడా తగిన సమయం కేటాయించేలా షెడ్యూలింగ్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. భారీ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్, ఇంటర్నేషనల్ రేంజ్ టెక్నికల్ వర్క్స్ ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలవనున్న నేపథ్యంలో, షూటింగ్ పూర్తయ్యాక కూడా దీర్ఘకాలిక పోస్ట్ ప్రొడక్షన్ ప్రక్రియ కొనసాగే అవకాశం ఉంది. టార్గెట్ గా పెట్టుకున్న రిలీజ్ డేట్ కు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రతి దశను ముందుగానే ప్లాన్ చేస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. వేలాది మంది జూనియర్ ఆర్టిస్టులతో రూపొందించనున్న భారీ యుద్ధ ఘట్టం ఈ షెడ్యూల్‌లో మెయిన్ ఎట్రాక్షన్ గా ఉండనుంది. భారతీయ సినిమాల్లో ఇప్పటివరకు తెరకెక్కిన అతిపెద్ద వార్ ఎపిసోడ్స్‌లో ఒకటిగా నిలిచేలా జక్కన్న దీన్ని రూపొందిస్తున్నారని సమాచారం. సెట్స్‌పై షూట్ చేసే ఈ సీన్ ను తరువాత అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌తో నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లే ప్రణాళిక కూడా ఉందని తెలుస్తోంది. రాజమౌళి సినిమాల భారీ కాన్వాస్‌ను ఈ ఎపిసోడ్ మరోసారి గుర్తు చేయబోతోందనే అంచనాలు ఈ వార్ ఎపిసోడ్‌పై ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఫ్రాన్స్ పర్యటనలో రాజమౌళికి లభించిన గౌరవం భారతీయ సినీ పరిశ్రమకు మరో గుర్తింపుగా నిలిచింది. ఆయన సినిమాల స్పెషల్ స్క్రీనింగ్స్, సినీ స్టూడెంట్స్ మరియు ఆడియన్స్ తో నిర్వహించిన చిట్‌చాట్స్, మాస్టర్ క్లాసులకు వచ్చిన రెస్పాన్స్ ఇండియన్ స్టోరీలపై అంతర్జాతీయ ఆసక్తి ఎంతగా పెరిగిందో మరోసారి చూపించింది. తెలుగు భాషలో రూపొందిన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతున్నాయనే విషయానికి ఇది బలమైన నిదర్శనంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ూశ్రీంశీ =ముఅ – '+2'కి బాలీవుడ్ టచ్... విలన్‌గా ఇమ్రాన్ హష్మీ ఎంట్రీ వెనుక వ్యూహం? ప్రతిష్టాత్మక వాల్ ఆఫ్ ఫిల్మ్‌మేకర్స్ లో రాజమౌళి పేరు చేరడం కూడా ఆయన సినీ ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది. ప్రపంచ సినీ రంగంలో విశిష్ట ముద్ర వేసిన డైరెక్టర్ల సరసన చోటు దక్కడం ద్వారా ఇండియన్ డైరెక్టర్ల ప్రతిష్ట మరింత పెరిగిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా బాహుబలి: ది ఎటర్నల్ వార్ కు సంబంధించిన తాజా వివరాలను కూడా రాజమౌళి పంచుకోవడం అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచింది. ఒకవైపు వారణాసిని ముగింపు దశకు తీసుకెళ్తూనే, మరోవైపు బాహుబలి వరల్డ్ ను విస్తరించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని స్పష్టమవుతోంది. దేశీయ మార్కెట్‌కే పరిమితం కాకుండా ప్రపంచ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందుతున్న ఈ రెండు భారీ ప్రాజెక్టులు, భారతీయ సినిమా అంతర్జాతీయ స్థాయిని మరింత బలోపేతం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సీక్వెల్స్‌కు పెరుగుతున్న లీగల్ చిక్కులు.. క్వీన్2 కూడా అదే బాటలో?



ఒక సినిమా సక్సెస్ సాధించిన వెంటనే దానికి సీక్వెల్ అనౌన్స్ చేయడం ఇప్పుడు సినీ ఇండస్ట్రీలో చాలా సాధారణ విషయంగా మారిపోయింది. అయితే కథను ముందుకు తీసుకెళ్లడం ఎంత ముఖ్యమో, ఆ సినిమాకు సంబంధించిన ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ను చట్టపరంగా క్లియర్ చేసుకోవడం కూడా అంతే కీలకం. ఇటీవలి కాలంలో పలు సినిమాలు ఈ అంశంలో వివాదాలను ఎదుర్కొన్నాయి. ఇప్పుడదే తరహా పరిస్థితి కంగనారనౌత్ నటిస్తున్న క్వీన్2 చుట్టూ కూడా నెలకొనడం ఇండస్ట్రీలో హాట్ డిస్కషన్ పాయింట్ గా మారింది. కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ సీక్వెల్ ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి వెళ్లినట్లు సమాచారం. సాధారణంగా ఈ దశలో మేకర్స్ రిలీజ్ డేట్ పై దృష్టి పెడతారు. కానీ ప్రస్తుతం నెలకొన్న లీగల్ వివాదం కారణంగా సినిమా జర్నీ అనుకున్న విధంగా సాగుతుందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సినిమా నిర్మాణం పూర్తయిన తర్వాత లీగల్ ఇష్యూలు తెరపైకి రావడం నిర్మాతలకు ఆర్థికంగానే కాకుండా రిలీజ్ ప్లాన్స్ పరంగా కూడా పెద్ద సవాలుగా మారుతుంది. కోర్టు విచారణ కొనసాగుతున్న టైమ్ లో రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయాలా లేదా వెయిట్ చేయాలా అనే సందిగ్ధ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంటుంది. ఒకవేళ లీగల్ ప్రాసెస్ ఎక్కువ కాలం కొనసాగితే ప్రమోషన్ క్యాలెండర్, థియేట్రికల్ ప్లానింగ్, డిస్ట్రిబ్యూషన్ డీల్స్ పై కూడా ప్రభావం పడే అవకాశాన్ని ట్రేడ్ వర్గాలు చర్చిస్తున్నాయి. ఇటీవలి సంవత్సరాల్లో సీక్వెల్స్, ఫ్రాంచైజీల సంఖ్య పెరిగిన కొద్దీ వాటికి సంబంధించిన హక్కులపై వివాదాలు కూడా పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఒక సినిమాకు పలువురు భాగస్వాములు ఉన్న సందర్భాల్లో సీక్వెల్ హక్కులు, క్రియేటివ్ కంట్రోల్, ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ వంటి అంశాలు కోర్టుల వరకు వెళ్లే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అందుకే ఇప్పుడు ప్రతి పెద్ద నిర్మాణ సంస్థ అగ్రిమెంట్స్ విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. క్వీన్2 విషయంలో కూడా అసలు డిస్కషన్ సినిమా కథ కంటే దాని రైట్స్ చుట్టూనే తిరుగుతోంది. ఈ వివాదం ఎప్పుడు పరిష్కారమవుతుందనే దానిపైనే రిలీజ్ షెడ్యూల్ ఆధారపడే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నప్పటికీ, న్యాయపరమైన పరిణామాలు పూర్తయ్యే వరకు అఫీషియల్ రిలీజ్ ప్లానింగ్ పై క్లారిటీ వచ్చే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఈ వివాదంపై కంగనా రనౌత్ ఇప్పటివరకు బహిరంగంగా స్పందించలేదు. ఆమె రియాక్షన్ కోసం ఫ్యాన్స్ తో పాటూ బాలీవుడ్ వర్గాలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. హీరోయిన్ ఈ విషయంపై రియాక్ట్ అయితే, వివాదానికి సంబంధించిన డిస్కషన్ మరో మలుపు తిరిగే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మొత్తంగా చూస్తే, క్వీన్2 చుట్టూ నెలకొన్న పరిణామాలు ఈ ఒక్క సినిమా భవితవ్యానికే పరిమితం కాకుండా, ఫ్యూచర్ లో రూపొందే సీక్వెల్స్‌కు సంబంధించిన లీగల్ ప్రాసెస్ ను మరింత కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోందని ఇండస్ట్రీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## చిరు భారీ రిస్క్.. హై యాక్షన్ ట్రీట్ పక్కానా?




మెగాస్టార్ చిరంజీవి వయసు పెరుగుతున్నా.. సిల్వర్ స్క్రీన్ పై తన ఎనర్జీ, యాక్షన్ విషయంలో మాత్రం ఎక్కడా రాజీ పడడం లేదు. దర్శకుడు బాబీ కొల్లి తెరకెక్కిస్తున్న మెగా 158 సినిమాలో చిరంజీవి మరోసారి పవర్ ఫుల్ యాక్షన్ అవతార్ లో కనిపించబోతున్నారనే వార్తలు ఇప్పుడు మెగా అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ లో సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా భారీ స్థాయిలో రూపొందిస్తున్న యాక్షన్ ఎపిసోడ్ ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆ యాక్షన్ సీక్వెన్స్ ను ప్రముఖ ఫైట్ మాస్టర్స్ రామ్- లక్ష్మణ్ రూపొందిస్తున్నారు. పెద్ద సంఖ్యలో స్టంట్ ఆర్టిస్టులు పాల్గొంటున్న ఆ ఫైట్ ను ఎంతో గ్రాండ్ గా షూట్ చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఈ ఏజ్ లో కూడా చిరంజీవి స్వయంగా కొన్ని రిస్కీ యాక్షన్ సీన్స్ చేయడానికి ముందుకు రావడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. దర్శకుడు బాబీ ఊహించిన యాక్షన్ విజన్ ను స్క్రీన్ పై అదే రేంజ్ లో చూపించేందుకు చిరంజీవి ఫుల్ గా కోపరేట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వాల్తేరు వీరయ్య మూవీతో బ్లాక్ బస్టర్ అందించిన చిరంజీవి- బాబీ కాంబినేషన్ పై భారీ అంచనాలు ఉన్నాయి. ఆ సినిమాను మించి యాక్షన్, ఎమోషన్, కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఇప్పుడు కొత్త చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్లు ప్రేక్షకులకు కొత్త ఎక్స్పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక ఇటీవల సంగీత దర్శకుడు తమన్ చేసిన సోషల్ మీడియా పోస్ట్ కూడా సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. "మెగా 158 చరిత్ర.. ఆగస్టు 22న కలుద్దాం" అంటూ ఆయన చేసిన పోస్టుతో చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టైటిల్ టీజర్ లేదా స్పెషల్ గ్లింప్స్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని అభిమానులు భావిస్తున్నారు. దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. సినిమాలో అనస్వర రాజన్ కీలక పాత్రలో నటిస్తుండగా, నివేదా పేతురాజ్ కూడా మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. కోన వెంకట్, కె. చక్రవర్తి రెడ్డి స్క్రీన్ ప్లే అందిస్తుండగా, హరి మోహన కృష్ణ, వినీత్ పొట్లూరి అదనపు స్క్రీన్ ప్లే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భాను–నందు డైలాగ్స్ రాస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై వెంకట్ కె. నారాయణ ఆ సినిమాను భారీ పాన్ ఇండియా రేంజ్ లో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. మరోవైపు చిరంజీవి నటించిన విశ్వంభర విడుదల కోసం కూడా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ చిత్రాన్ని దసరా కానుకగా విడుదల చేసే దిశగా మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం మాత్రం బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మెగా 158 మూవీలో చిరంజీవి చేస్తున్న రిస్కీ యాక్షన్ సీన్స్ చర్చనీయాంశంగా మారింది. టైటిల్ టీజర్ రిలీజ్ తర్వాత ఆడియన్స్ తో పాటు అభిమానుల్లో సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## ఈరోజు చాలా బాగా గడిచింది.. శ్రీలీల పోస్ట్ క్షణాల్లో వైరల్



ప్రస్తుతం టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారిపోయింది గ్లామర్ డాళ్ శ్రీలీల. కెరీర్ పరంగా ఎక్కడా తగ్గకుండా వరుస ప్రాజెక్టులతో ఈ బ్యూటీ దూసుకుపోతోంది. తనదైన అద్భుత అందం, చలాకీతనం, అంతకుమించిన డ్యాన్సింగ్ ప్రతిభతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టిన ఈ ముద్దుగుమ్మ.. సోషల్ మీడియాలోనూ భారీగా ఆర్జిస్తూ నిరంతరం యాక్టివ్‌గా ఉంటోంది. ఈ క్రమంలోనే శ్రీలీల ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టే ప్రతి పోస్ట్ కేవలం క్షణాల వ్యవధిలోనే నెట్టింట విపరీతంగా వైరల్ అయిపోతోంది. తాజాగా శ్రీలీల తన అధికారిక ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసిన కొన్ని అందమైన ఫోటోలు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. తాజా పోస్ట్‌కు ఏ డే వెల్ స్పెంట్ (ఈరోజు చాలా బాగా గడిచింది) అంటూ ఒక క్యూట్ క్యాప్షన్‌ను జోడించారు. తెల్లటి హార్ట్ ఎమోజీని క్యాప్షన్ కి జత చేయగా.. ఈ లేటెస్ట్ సోషల్ మీడియా అప్‌డేట్ ప్రస్తుతం నెటిజన్లను, అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటూ లైకుల వర్షం కురిపిస్తోంది. ఈ పోస్ట్ చూసిన మెజారిటీ నెటిజన్లు శ్రీలీల అందాన్ని పొగడకుండా ఉండలేకపోతున్నారు. ఈ పోస్ట్ లో గ్రూప్ ఫోటో చూడగానే ఎంబిబిఎస్ శ్రీలీల తన క్లాస్ మేట్లతో ఫోటో దిగిందా? అంటూ పలువురు నెటిజనులు ప్రశ్నిస్తున్నారు. కామెంట్ సెక్షన్ లో అభిమానులు –బ్యూటీ క్వీన్–.. –డ్రీమ్ గర్ల్– అని కొనియాడుతుంటే.. మరికొందరైతే ఏకంగా –సౌత్ ఇండస్ట్రీస్ నెం.1 హీరోయిన్– అంటూ హార్ట్, ఫైర్ ఎమోజీలతో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మరోవైపు ఒక ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్ స్పందిస్తూ.. భవిష్యత్తులో ఎప్పటికైనా మీతో కలిసి పని చేసే అవకాశం రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను! అంటూ తన కలని వెల్లడించారు. మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. శ్రీలీల నటిస్తూనే ఎంబీబీఎస్ (MBBS) పూర్తి చేసిన సంగతి తెలిసిందే. దీనిని ప్రస్తావిస్తూ కొందరు అభిమానులు ––నా గర్ల్‌ఫ్రెండ్ శ్రీలీల MBBS..``, ``సత్యా MBBS కి జాన్–– అంటూ చాలా సరదాగా కామెంట్లు పెడుతున్నారు. మరికొందరు నెటిజన్లు మాత్రం తమ కామెంట్లు హైలైట్ అవ్వడం కోసం, లైకులు రావడం కోసం రకరకాల వింత వింత కామెంట్లతో ఈ పోస్ట్ కింద హంగామా సృష్టిస్తున్నారు. ఇక శ్రీలీల సినిమా కెరీర్ విషయానికి వస్తే.. ప్రస్తుతం హిందీ చిత్రసీమలో కూడా పాగా వేసేందుకు సిద్ధమైంది. బాలీవుడ్ నవాబ్ సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ సరసన నటిస్తున్న తదుపరి బాలీవుడ్ చిత్రం త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది. దీంతో పాటు బాలీవుడ్ క్రేజీ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన కూడా ఒక భారీ మ్యూజికల్ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. టాలీవుడ్ లో మాస్ మహారాజ్ రవితేజ సరసనా ఆర్.టి 75లో నటిస్తోంది. దీనిని డెబ్యూ దర్శకుడు భాను తెరకెక్కిస్తున్నారు. అటు టాలీవుడ్, ఇటు కోలీవుడ్‌లోనూ పలు క్రేజీ ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయి. ఇరువైపులా పెద్ద ఇండస్ట్రీలను కవర్ చేస్తూ శ్రీలీల సాధిస్తున్న ఈ విజయ పరంపర తన స్థాయిని ఆవిష్కరిస్తోంది.

GODAVARI BHAVISHATH

# VAARTHA

GODAVARI SPECIAL BULLITIN

## Wayanad Mudslide Manmade, Konkan Railway Soil Dumping Caused Disaster: Minister



Thiruvananthapuram: Kerala Minister T Siddique on Tuesday said the incident at the Kalladi tunnel project site was not a natural landslide but a "man-made landslide" caused by the unscientific dumping of excavated earth. Addressing reporters, Siddique said six persons injured in the incident -- Kiran Kumar, Dileep, Suraj Yadav, Sanjay Thakur, Rajneesh and Tanmay Ghosh -- were admitted to WIMS Hospital, and all of them were in stable condition.

"This is not a natural landslide. It is a man-made landslide. It happened due to the unscientific dumping of excavated earth," he said. "Railway Officials Ignored Prior Warnings" The minister said concerns over the manner in which excavated earth was being dumped at the site had been raised earlier after heavy rains in Wayanad. The mudslide has happened at the tunnel drilling site near the Meeenakshi bridge in Kalladi. The Anakkampoyil - Kalladi - Meppadi Tunnel, termed as Meppadi tunnel project is being constructed by the Kerala Government, via an SPV agreement with Konkan Railway Corporation Limited (KRCL) .

Directions had been issued earlier to Konkan Railway officials, who are constructing the tunnel, directing them to remove the accumulated earth and stop work temporarily, he said. "The state government will examine why this happened and why the earlier directions were not followed," Siddique said. He said that the mud was dumped in a similar fashion at the Wayanad Township project, where houses are constructed for the survivors of the 2024 landslide.

He said Wayanad received 256 mm of rainfall in the last 24 hours. Siddique said an NDRF team from Meenangadi had reached the site and another team from Kozhikode had also been asked to proceed to Wayanad. Fire and Rescue Services personnel had already begun rescue operations. The minister said the Wayanad District Collector had reached the spot and Kerala State Disaster Management Authority Chairman Sekhar Kuriakose had been asked to coordinate the rescue operations at all levels. He said authorities had begun efforts to ascertain whether more people were trapped under the debris. Siddique said Revenue Minister A P Anil Kumar and he were proceeding to Wayanad to oversee the situation.

## India to Develop Indonesia's EVMs, Export Astra Missiles



Jakarta: Prime Minister Narendra Modi's visit to Indonesia is expected to have big outcomes, sources told ANI. In a big endorsement of India's election management model, India will support development of Indonesia-specific EVMs. After the proven success of India's air-to-air missile power in Operation Sindoor, Indonesia has decided to import Indian Astra missiles, sources familiar with the matter revealed.

To strengthen the critical mineral supply chain, India will invest in the manufacturing of steel, nickel and rare earth permanent magnets in Indonesia. Indonesia is expanding its BrahMos inventory, with India set to support the country with more missile batteries. India and Indonesia are also set to jointly develop Sabang Port, which overlooks the Strait of Malacca and is about 100 miles from India's Great Nicobar port project, according to the sources.

Earlier in the day, Prime Minister Narendra Modi signed the guestbook upon meeting Indonesian President Prabowo Subianto at Istana Merdeka (Presidential Palace). Both leaders were seen shaking hands and exchanging cordial smiles. PM Modi was accorded a grand ceremonial welcome upon his arrival in Jakarta, marking the commencement of his official state visit aimed at deepening bilateral ties and strengthening strategic cooperation between the two nations. "Prime Minister @narendramodi was accorded a grand ceremonial welcome at the Istana Merdeka, the Presidential Palace in Jakarta. The visit marks a significant step in advancing the India-Indonesia Comprehensive Strategic Partnership, opening new avenues for cooperation across priority sectors while reinforcing the deep trust, shared values and enduring friendship that bind the two countries," the Ministry of External Affairs (MEA) said in a post on X.

PM Modi also thanked Indonesian President Prabowo Subianto for the welcome, saying, "Thank you for the warm welcome at the Istana Merdeka." The Prime Minister arrived in Indonesia on Monday, launching the opening leg of his three-nation diplomatic visit with a ceremonial reception that included an escort by Indonesian Air Force fighter jets and a personal welcome from President Prabowo at the airport. Military fighter jets escorted the Prime Minister's aircraft as it entered Indonesian airspace before he was formally received by President Prabowo and greeted with a traditional cultural dance performance. The visit, taking place from July 6 to 8 at the invitation of President Prabowo, marks PM Modi's fourth visit to Indonesia and the first bilateral visit since the two countries elevated their ties to a Comprehensive Strategic Partnership in 2018. The visit is expected to further strengthen bilateral defence and maritime cooperation. Security ties between New Delhi and Jakarta have grown significantly in recent years through high-level exchanges, joint military exercises, defence industry collaboration, and Indonesia's acquisition of BrahMos supersonic cruise missiles.

## China Landslide Kills 5, Leaves 12 Trapped



Five people were killed and 12 others remained trapped after a landslide in northwestern China, state media said Tuesday. The landslide shortly before 7 a.m. buried 33 people in Nanhe township of Longnan city in Gansu province, according to the official Xinhua News Agency. The cause was unclear. Photos and video posted online by state broadcaster CCTV showed three excavators and rescuers on mounds of earth in an otherwise heavily wooded green area. The sky appeared sunny and clear. Authorities relocated residents while rescue operations were underway.

## Former CM Panneerselvam Calls Party Switch Claims Rumours



Theni: Former Chief Minister and DMK legislator O Panneerselvam on Tuesday dismissed as "rumour" claims making the rounds on social media that he was toying with the idea of quitting the Dravidian party and joining the ruling TVK. Unfortunately, the current highlight of the political scenario in Tamil Nadu is all about leaders switching loyalties, he said and denounced what he called, "the betrayal of the people's trust."

When asked on claims spreading on social media that he was considering quitting the DMK and join the TVK, he told PTI: "This is a rumour and political mischief-makers are behind this. It is a rumour, plain and simple. There is nothing more to it. Hence, the claim does not warrant scrutiny at all." Panneerselvam reiterated his praise for the DMK and asserted that it is "the parent body, the fountainhead of the Dravidian parties in Tamil Nadu."

He belongs to such an outfit. Hence, "Cheap rumours must not be spread. People have already started commenting about this (TVK) government," he said and without elaborating, said he hoped for dramatic political changes soon. Three-time AIADMK Chief Minister Panneerselvam, who was expelled from the party in 2022, joined the DMK on February 27, 2026 in the presence of the then Chief Minister M K Stalin.

## Shatrughan Sinha Backs Prashant Kishor in Bihar Bypoll



Trinamool Congress (TMC) MP Shatrughan Sinha on Tuesday urged people, cutting across caste, creed and party affiliations, to support Jan Suraaj Party founder Prashant Kishor in the Bankipur assembly by-election in Bihar.The Bankipur Assembly by-election will be held on July 30, and votes polled will be counted on August 3. Jan Suraaj Party founder Prashant Kishor is contesting the bypoll to the assembly seat which was vacated by BJP president Nitin Nabin, who was elected to Rajya Sabha.

"Political Dhamaka in Bihar!!!! The most deserving, visionary, an intellectual par excellence, a man of the masses, most loved, admired and talked about personality in totality, Prashant Kishor, at last has jumped into the fray and has created a real sensation in political circle and in public, all over the country, by entering into the by-elections," Sinha wrote in his X post. Sinha said that being a "Bihari Babu", he found this news to be "politically interesting" and "explosive". "I hope, wish and pray that people in general, and younger generation in particular, would/ could/ and should/ support him cutting across caste, creed and party affiliations," the MP from Asansol added.

## Modi Conferred Indonesia's Highest Civilian Honour Bintang Adipurna

Jakarta: Indonesia President Prabowo Subianto on Tuesday announced that Indonesia has conferred its highest honour 'Bintang Adipurna' of the Republic of Indonesia' medal of honour upon PM Modi. The Bintang Republik Indonesia (Star of the Republic of Indonesia) is Indonesia's highest order awarded to both civilians and the military for their merits to the republic and the people. It was officially instituted in 1959. This award is given to individuals who have rendered exceptional service to the unity, continuity and prosperity of the Republic of Indonesia. Established in 1959, the "Bintang Republik Indonesia Adipurna" represents the pinnacle of civilian and military recognition conferred by the Republic of Indonesia. This prestigious decoration is reserved for individuals who have demonstrated exceptional dedication to safeguarding the integrity, viability, and greatness of the Indonesian nation. Prime Minister Narendra Modi thanked Indonesia for the on warm welcome upon his arrival to Jakarta.He shared snippets of his welcome in a post on X.PM Modi said, "Thank you for the warm welcome at the Istana Merdeka!"PM Modi was accorded a grand ceremonial welcome at the Istana Merdeka, the Presidential Palace in Jakarta.

Official Spokesperson for the Ministry of External Affairs, Randhir Jaiswal said the visit marks a significant step in advancing the India-Indonesia Comprehensive Strategic Partnership. In a post on X, the MEA said, "Prime Minister Narendra Modi was accorded a grand ceremonial welcome at the Istana Merdeka, the Presidential Palace in Jakarta. The visit marks a significant step in advancing the India-Indonesia Comprehensive Strategic Partnership, opening new avenues for cooperation across priority sectors while reinforcing the deep trust, shared values and enduring friendship that bind the two countries."PM Modi's visit to Indonesia is expected to have big outcomes, sources told ANI.

# ఈ ఫోర్ట్ ని ఎక్కాలంటే ఓ సాహస యాత్ర

## ప్రమాదం అంచున హరిహర కోట



సముద్ర మట్టానికి 3,676 అడుగుల ఎత్తులో ఉన్న హరిహర్ కోట పేరు విని ఉంటారు. ఇక్కడి మెట్లు చాలా నిటారుగా ఉంటాయి. రాతిని కత్తిరించి ఈ మెట్లను తయారు చేశారు. ఆ మెట్ల గుండా ఎక్కడం చాలా సాహసోపేతమైన ప్రయత్నం. ఈ కోటను 9వ శతాబ్దం నుంచి 14వ శతాబ్దాల మధ్య మహారాష్ట్రలోని యాదవ రాజవంశానికి చెందిన రాజులు నిర్మించారు. వాణిజ్య మార్గాలపై నిఘా ఉంచడానికి ఈ కోటను నిర్మించారు. ఈ కోట గురించి చర్చ జరుగుతోంది. భారతదేశంలోని అత్యంత ప్రమాదకరమైన హైకింగ్ ట్రైల్స్ జాబితాలో హరిహర కోట చోటు దక్కించుకుంది. హైకింగ్ ట్రైల్స్ అనేవి నడకకు అనువైనవి, సహజ వాతావరణం మధ్య ఉన్నాయి. హరిహర్ కోట మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఉంది. నగరం నుంచి దాదాపు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. తాజాగా హరిహర్ కోట వీడియో ఎక్కువగా వైరల్ అవుతోంది. దీనిలో వర్షాకాలంలో హరిహర్ కోట ఎక్కడం చాలా ప్రమాదకరంగా మారుతుందని, రోజూ ఇక్కడికి వచ్చే పర్యాటకులకు ఒక పెద్ద ప్రమాదానికి ఆహ్వానం అని చెబుతున్నారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా నివారించడానికి పర్యాటక శాఖ ఒక రోజులో 300 మందిని మాత్రమే ఇక్కడకు ప్రవేశించడానికి అనుమతించి నప్పటికీ.. ఇక్కడ జనసమూహాన్ని నియంత్రించడం లేదు.

**నాసిక్ లోని హరిహర కోట**

హరిహర కోట మెట్లు దాదాపు 90 డిగ్రీల ఎత్తులో నిటారుగా ఉంటాయి. ఈ మెట్లు చాలా ఉత్సాహంగా, భయానకంగా కనిపిస్తాయి. ఈ కోట సహ్యాద్రి పర్వత శ్రేణిలో భాగంగా పరిగణించబడే త్రయంబకేశ్వర పర్వత శ్రేణిపై ఉంది. ఈ కోట సహ్యాద్రి పర్వత శ్రేణిలో భాగమైన త్రయంబకేశ్వర పర్వత శ్రేణిలో ఉంది. హరిహర కోట ఎక్కడం చాలా ఉత్తేజకరంగా ఉంటుంది. మీరు చేరుకున్నప్పుడు ఇక్కడ ఒక చిన్న రాజభవనం ఉంది. ఇక్కడ చెరువు, శివుడు, హనుమంతుడి ఆలయం ఉన్నాయి. చుట్టుపక్కల ప్రాంతాలను కోట పై నుంచి పర్యవేక్షించవచ్చు. అందుకే ఈ కోటను యాదవ రాజవంశ రాజులు నిర్మించారు.

**కోటను వ్యూహాత్మకంగా ఉపయోగించుకున్న మరాఠా పాలకులు**

హరిహర కోటను మరాఠా పాలకులు కూడా ఆక్రమించారు. ఆ సమయంలో వారు ఈ కోటను వ్యూహాత్మకంగా ఉపయోగించేవారు. మరాఠా పాలకుడు శివాజీ 17వ శతాబ్దంలో ఈ కోటను ఆక్రమించి.. ఈ కోటను తన ముఖ్యమైన కోటగా మార్చుకున్నాడు. ఈ కోట మరాఠా పాలకులకు సైనిక స్థావరం లాంటిది. అక్కడి నుంచి చుట్టుపక్కల ప్రాంతాలను పర్యవేక్షించేవారు. సంభావ్య ముప్పులను పసిగట్టి పరిష్కరించేవారు లేదా తదనుగుణంగా వ్యూహాలు రూపొందించేవారని తెలుస్తుంది. మరాఠాలకు ముందు ఈ కోటను అహ్మద్‌నగర్ సుల్తాన్ ఆక్రమించాడు. మరాఠాలు, మొఘలులు తరువాత బ్రిటిష్ వారు ఈ కోటను ఆక్రమించిన తర్వాత. ప్రస్తుతం ఈ కోట శిథిలావస్థలో ఉంది. ఇక్కడ కొన్ని నిర్మాణాలు మాత్రమే మిగిలి ఉన్నాయి. అయితే ఒక్కసారి ఈ కోట సహజ వాతావరణం చూసేందుకు పర్యాటకులు ఆసక్తిని చూపిస్తారు.

# ప్రతి రోజూ ఉదయం మెంతి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?



ప్రతి ఒక్కరి ఇంట్లోని వంట గదిలో ఉండే పోపు గింజల్లో మెంతి గింజలు ఒకటి. ఇవి ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే వీటి గింజలను నీళ్లలో నానబెట్టి ఆ నీరు ప్రతి రోజూ ఉదయం తాగడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయంట. జుట్టు పెరుగుదలకు మెంతి నీరు చాలా మంచిది. ఎందుకంటే? మెంతుల్లో ప్రోటీన్, నికోటినిక్ వంటివి ఎక్కువ మోతాదులో ఉంటాయి. అందువలన ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేసి, జుట్టు రాలడాన్ని నివారించడానికి సహాయపడతాయి. అంతే కాకుండా జుట్టు తెల్లబడటం, చుండ్రు, దురద వంటి సమస్యలను కూడా తగ్గించగలంట. అందుకే జుట్టు సమస్యలతో బాధ పడే వారు ఈ నీరు తాగడం మంచి ఎంపిక.

మెంతి నీరు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. వీటిలో గెలాక్టోమన్నన్ వంటి కరిగే ఫైబర్ ఉంటుంది, ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. . అందుకే డయాబెటీస్ సమస్యతో బాధపడే వారు తమ డైట్‌లో మెంతి నీరు చేర్చుకోవడం చాలా మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

అలాగే బరువు తగ్గాలి అనుకునే వారు తమ రోజును మొంతి నీటితో ప్రారంభించడం వలన సులభంగా బరువు తగ్గవచ్చునంట. ఇందులో అధిక ఫైబర్ ఉంటుంది. అందువలన ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగించడమే కాకుండా జీవక్రియ సాఫీగా సాగేలా చేసి, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను కరిగించడంలో సహాయపడుతుందంట. తద్వారా త్వరగా బరువు తగ్గ వచ్చును.

మెంతులలోని కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థకు ఒక ఏజెంట్ లాగా పనిచేస్తుంది. మెంతి నీటిని తాగడం వల్ల మీ జీర్ణక్రియ సాఫీగా సాగిపోయి, అజీర్ణం, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. అందువలన ప్రతి రోజూ మెంతినీరు తీసుకోవడం వలన ఇది మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది.

మెంతి నీరు ప్రతి రోజూ తాగడం వలన ఇది మహిళలను పీరియడ్స్ నొప్పి నుంచి బయటపడేలా చేస్తుంది. హార్మోన్లను సమతుల్యం చేసి, బురుస్రావం సమయంలో వచ్చే నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అదే విధంగా ఇది అధికరక్తస్రావాన్ని కూడా తగ్గిస్తుంది.

# ఔరంగజేబు, బ్రిటిష్ పాలకులను తరిమికొట్టిన శివయ్య..



**ఈ ఆలయానికి ద్వాపరయుగంతో సంబంధం..**

మొఘల్ పాలకుల్లో ఒకడైన ఔరంగజేబు పరిపాలన సమయంలో దేశంలోని అనేక హిందూ దేవాలయాలపై దాడి చేసి ధ్వంసం చేశాడు. అందినకాడికి దోచుకున్నాడు అని చరిత్ర చెబుతోంది. అయితే ఇలా ఔరంగజేబు దాడికి వెళ్ళిన ఒక ఆలయంలో శివయ్య తన మహిమని చూపించాడు. ఒకసారి భవేశ్వర మహాదేవ ఆలయాన్ని దోచుకోవడానికి వెళ్ళాడని.. ఈ సమయంలో..అతను ఆలయంలో ఉన్న శివలింగాన్ని పగలగొట్టడానికి ప్రయత్నించాడు. అప్పుడు అకస్మాత్తుగా లక్షలాది తేనెటీగలు మొఘల్ సైన్యంపై దాడి చేశాయి. దీంతో ఔరంగజేబు ఇక్కడి నుంచి పారిపోవాల్సి వచ్చింది.

మన దేశంలో మహా మహిమాన్వితమైన క్షేత్రాలను దాచుకున్న ఆలయాలకు కొదవే లేదు. అటువంటి ఆలయాల్లో ఒకటి భవేశ్వర మహాదేవ ఆలయం ఉత్తరప్రదేశ్‌లోని లక్నో జిల్లా సరిహద్దులో ఉంది. ఈ ఆలయం మోహన్‌లాల్‌గంజ్ తహసీల్ ప్రాంతంలోని నిగోహన్‌లోని సాయి నది ఒడ్డున ఉంది. ఈ ఆలయం లక్నో, రాయ్‌బరేలి, ఉన్నావ్ జిల్లాల సరిహద్దుల సంగమం వద్ద ఉంది. ఈ ఆలయానికి ఒక్క యుపీ నుంచి మాత్రమే కాదు మధ్యప్రదేశ్, బీహార్ నలుమూలల నుంచి చాలా మంది భక్తులు దర్శనం కోసం వస్తారు. నిర్మలమైన హృదయంతో భక్తులు కోరుకునే కోరికలు ఖచ్చితంగా ఇక్కడ నెరవేరుతాయని నమ్ముతారు. ముఖ్యంగా శ్రావణ మాసంలో భక్తులు భారీ సంఖ్యలో శివయ్య దర్శనం కోసం పోటెత్తుతారు. ఇప్పటికే ఈ ఆలయంలో శ్రావణ మాసం కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి.

ఈ ఆలయానికి సంబంధించిన పురాణ నమ్మకం ప్రకారం.. ద్వాపర యుగంలో పాండవులు తమ వనవాస సమయంలో తల్లి కుంతితో కలిసి ఈ ప్రాంతానికి వచ్చారు. అప్పుడే ఈ ఆలయాన్ని స్థాపించారు. కుంతి శివుడికి పరమ భక్తురాలు. శివుడి పూజించకుండా నీరు కూడా తాగేది కాదని చెబుతారు. సమీపంలో శివాలయం లేకపోవడంతో భీముడు ఇక్కడ ఒక శివలింగాన్ని ప్రతిష్టించాడు. కాలక్రమేణా, శివలింగం నది నేల కిందకి చేరుకుంది. అలా కనుమరుగైంది. అయితే వందల సంవత్సరాల క్రితం సుదౌలి రాష్ట్ర రాజు కలలో నదిలో ఉన్న శివలింగం కనిపించింది. దీని తరువాత.. రాజు నది అడుగున ఉన్న శివలింగాన్ని తీసి శివాలయాన్ని నిర్మించాడు. ఈ ఆలయం తరువాత భవేశ్వర మహాదేవ ఆలయంగా ప్రసిద్ధి చెందింది.

ఔరంగజేబుకు సంబంధించిన నిజం ఏమిటి?

మొఘల్ పాలకుడు ఔరంగజేబు ఒకసారి ఆలయాన్ని దోచుకోవడానికి వచ్చాడని చెబుతారు. ఈ సమయంలో, అతను ఆలయంలో ఉన్న శివలింగాన్ని పగలగొట్టడానికి ప్రయత్నించాడు, అప్పుడు అకస్మాత్తుగా లక్షలాది తేనెటీగలు మొఘల్ సైన్యంపై దాడి చేశాయి. తేనెటీగల దాడికి తట్టుకోలేని ఔరంగజేబు తన సైన్యాన్ని తీసుకుని ప్రాణాల కోసం అక్కడ నుంచి పారిపోయాడట. ఈ సంఘటన తర్వాత, ఔరంగజేబు తన తప్పును అంగీకరించి క్షమాపణలు చెప్పాడు.

ఆంగ్ల ప్రభుత్వం కూడా ప్రయత్నాలు

మొఘల కాలం తరువాత బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఈ ఆలయ ప్రాచీనతను తెలుసుకోవడానికి.. ప్రయత్నించింది. ఆలయాన్ని తవ్వడానికి యత్నించింది. అయితే తవ్వకం పనులు ప్రారంభమైన వెంటనే వేలాది తేనెటీగలు శివలింగం చుట్టూ నుంచి బయటకు వచ్చి తవ్వకాలు జరుపుతున్న వ్యక్తులపై దాడి చేశాయి. దీని తరువాత బ్రిటిష్ అధికారులు కూడా ఆలయాన్ని విడిచి పారిపోవాల్సి వచ్చింది.

తరువాత సుదౌలికి చెందిన రాజా రాంపాల్ భార్య గణేష్ సాహిబా ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. ఈ సంఘటన తర్వాత ఈ ఆలయం భవేశ్వర మహాదేవ పేరుతో ప్రసిద్ధి చెందింది. ఆలయ ఒడ్డున ఉన్న సాయి నది ఆలయ అందాన్ని మరింత పెంచింది.

# బజ్జీలు తింటే గ్యాస్ పట్టేస్తుందా..



బజ్జీలు, పకోడీలు అంటే ఇష్టపడని వారుండరు. సాయంత్రం వేళ వేడివేడి బజ్జీలు తింటుంటే ఆ మజానే వేరు. అయితే, వీటిని తిన్న తర్వాత చాలామందికి గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. నూనెలో వేయించిన పదార్థాలు, ముఖ్యంగా శనగపిండితో చేసేవి జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. ఈ సమస్యకు ఓ అద్భుతమైన చిట్కా ఉంది! బజ్జీ పిండిలో ఒక ప్రత్యేకమైన ఆకును కలిపితే, రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం రెండూ లభిస్తాయి. ఆ రహస్యం ఏంటి, ఆ ఆకు ఏమిటి, అది ఎలా పనిచేస్తుందో ఇప్పుడు చూద్దాం.

బజ్జీలు, పకోడీలు వంటి నూనెలో వేయించిన ఆహార పదార్థాలు (ఫ్రైడ్ ఫుడ్స్) చాలా రుచికరంగా ఉన్నప్పటికీ, కొందరికి గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా శనగపిండి, నూనె అధికంగా ఉండటం వల్ల జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పట్టి, గ్యాస్ ఉత్పత్తికి కారణమవుతుంది. అయితే, ఈ సమస్యను తగ్గించడానికి ఒక అద్భుతమైన ఇంటి చిట్కా ఉంది: బజ్జీ పిండిలో లిలివాము ఆకు (అజ్వైన్ లీఫ్)లిలిను కలిపి చేయడం. వాము ఆకును బజ్జీలుగా వేసుకోవడం వల్ల రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం లభిస్తాయి

**వాము ఆకు వల్ల ప్రయోజనాలు**

వాము ఆకు (దీనిని కర్పూరవల్లి లేదా ఒమవల్లి అని కూడా పిలుస్తారు) దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి. ఇది జీర్ణ సమస్యలను తగ్గించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**జీర్ణక్రియ మెరుగుదల:** వాము ఆకులో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీంతో ఆహారం త్వరగా జీర్ణమై గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి.

**కడుపు ఉబ్బరం తగ్గింపు:** ఇది కార్మినేటివ్ గుణాలను కలిగి ఉంటుంది, అంటే కడుపులో గ్యాస్ పేరుకుపోవడాన్ని నిరోధించి, ఉబ్బరాన్ని తగ్గిస్తుంది.

**యాంటీమైక్రోబయల్ గుణాలు:** వాము ఆకులో యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ లక్షణాలు కూడా ఉంటాయి, ఇవి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

**గొంతు, జలుబు ఉపశమనం:** ఇది శ్వాసకోశ సమస్యలకు కూడా మంచిది. జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి వాటికి వాము ఆకు రసం లేదా ఆకులను నేరుగా నమలడం ఉపశమనం కలిగిస్తుంది.

**బజ్జీలలో వాము ఆకు ఎలా ఉపయోగించాలి?**

నేరుగా పెద్ద వాము ఆకులను తీసుకుని, వాటిని శనగపిండి మిశ్రమంలో (ఉప్పు, కారం, కొద్దిగా బియ్యప్పిండి కలిపినది) ముంచి బజ్జీల మాదిరిగా వేసుకోవచ్చు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఇతర బజ్జీలు (ఉల్లిపాయ బజ్జీలు, మిర్చి బజ్జీలు) చేసేటప్పుడు, బజ్జీ పిండి కలిపేటప్పుడే కొన్ని వాము ఆకులను సన్నగా తరిగి గానీ, లేదా కొద్దిగా నలిపి గానీ పిండిలో కలపవచ్చు. ఇది బజ్జీలకు ఒక ప్రత్యేకమైన రుచిని ఇస్తుంది, అలాగే గ్యాస్ సమస్యను కూడా తగ్గిస్తుంది. ఇలా వాము ఆకును బజ్జీలలో చేర్చడం వల్ల నూనెలో వేయించిన ఆహారం వల్ల వచ్చే అసౌకర్యాన్ని తగ్గించుకోవచ్చు, అదే సమయంలో దాని అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

# వంట గదిలో గ్యాస్ స్టౌ పక్కన వీటిని ఉంచుతున్నారా?



ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది గానీ ఒకప్పుడు కట్టెల పొయ్యిపై వంట చేసేవారు. కానీ ఇప్పుడు గ్యాస్ లేకుండా వంట చేయడం దాదాపు అసాధ్యం అనే పరిస్థితికి వచ్చేశాం. దీంతో అందరూ వంట కోసం గ్యాస్ స్టవ్‌లను ఉపయోగిస్తున్నారు . గ్యాస్ లీకేజీ, మంటలు వచ్చే అవకాశం ఉన్నందున గ్యాస్ స్టవ్‌లపై వంట చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు అంటున్నారు.. దీని గురించి జాగ్రత్తగా ఉండటంతో పాటు, ముఖ్యంగా గ్యాస్ స్టవ్ దగ్గర కొన్ని వస్తువులను అస్సలు ఉంచకూడదని హెచ్చరిస్తున్నారు. నిజానికి, చాలా మంది మహిళలు వంట నూనె నుంచి మసాలా పాత్రల వరకు అన్నీ గ్యాస్ స్టవ్ పక్కనే ఉంచుతుంటారు. ఎందుకంటే ఇది వంటను సులభతరం చేస్తుంది. ఇలా గ్యాస్ స్టౌ పక్కనే ఉంచడం వల్ల ఆ వస్తువులకు నష్టం కలిగించడంతోపాటు కొన్నిసార్లు అనుకోని ప్రమాదాలకు కూడా దారితీసే అవకాశం ఉంది.

**వంట నూనె :** కొంతమంది వంట నూనె డబ్బాను గ్యాస్ స్టవ్ పక్కన ఉంచుతారు. దీనివల్ల వంట చేసేటప్పుడు నూనె వేడెక్కి నాణ్యత క్షీణిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి దానిని గ్యాస్ స్టవ్ పక్కన ఉంచకూడదు.

**ప్లాస్టిక్ వస్తువులు :** ప్లాస్టిక్ కంటైనర్లు లేదా ఇతర ప్లాస్టిక్ వస్తువులను గ్యాస్ స్టవ్ దగ్గర ఉంచకూడదు. ఎందుకంటే వేడికి ప్లాస్టిక్ కరిగి మంటలు చెలరేగవచ్చు.

**సుగంధ ద్రవ్యాలు :** చాలా మంది మహిళలు మసాలా దినుసుల డబ్బాను గ్యాస్ స్టవ్ పక్కన ఉంచుతారు. ఎందుకంటే వంట తయారీకి సులభతరం అందుబాటులో ఉంటుందని ఇలా పక్కనే ఉంచుతారు. అలా చేయడం వల్ల సుగంధ ద్రవ్యాల నాణ్యత దెబ్బతింటుంది.

**క్లీనర్లు :** స్ప్రేలు వంటి క్లీనింగ్ ఉత్పత్తులను గ్యాస్ స్టవ్ దగ్గర ఉంచకూడదు. దీనివల్ల మంటలు చెలరేగవచ్చు. కాబట్టి, మీరు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.

విద్యుత్ ఉపకరణాలు : విద్యుత్ ఉపకరణాలను చాలా వేడిగా ఉన్న ప్రదేశాలలో ఉంచకూడదు. ఎందుకంటే అధిక వేడి విద్యుత్ ఉపకరణాలను దెబ్బతీస్తుంది. షార్ట్ సర్క్యూట్లకు కారణమవుతుంది.

**మసి బట్టలు :** కొంతమంది మసి బట్టలను గ్యాస్ స్టవ్ పక్కనే ఉంచుతారు. దీనివల్ల కొన్నిసార్లు మంటలు చెలరేగే ప్రమాదం ఉంది. కాబట్టి, బట్టలు గ్యాస్ స్టవ్ పక్కన ఉంచకపోవడమే మంచిది.

